తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

7 నవంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 142

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నారరాజా
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
7 నవంబర్2024
సంపుటి : 02
సంచిక : 142
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## అమెరిక అధ్యక్షుడిగా ట్రంప్

- భారీమెజార్టీతో రెండోసారి గెలుపు
- కమలా హ్యారిస్‌పై ఆధిక్యం ప్రదర్శన నాలుగేళ్ల విరామం తరవాత మళ్లీ వైట్‌హౌజ్‌కు రాక
- ట్రంప్‌కు కలిసి వచ్చిన బైడెన్ వైఫల్యాలు

న్యూయార్క్,తరంగాలు

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. ఎన్నికల పోరులో ఎదురీది విజయం సాధించారు. అమెనికన్లను ఆకట్టుకుని విజేతగా నిలిచారు. అమెరికాలోని -మిగతా 2 లో



## తెలంగాణలో కులగణన సర్వే ప్రారంభం

- సర్వేతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది
- దుష్ప్రచారాలను నమ్మొద్దని హితవు
- జీహెచ్ఎంసీలో ప్రారంభించిన మంత్రి పొన్నం

తరంగాలు హైదరాబాద్,

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభమైంది. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వేను ప్రారంభించారు. సర్వే రిపోర్ట్ ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారుకానున్నాయి. కుల గణన అనంతరం -మిగతా 2 లో



## భూ కబ్జాలకు పాల్పడితే కఠిన శిక్షలు

- ముసాయిదా బిల్లుకు క్యాబినెట్ ఆమోదం
- సిఆర్‌డిఎ 8,352 చదరపు కిలోమీటర్లకు పునరుద్ధరణ
- పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు
- కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ పురుద్దరణ డ్రోన్ విధానానికి ఓకే

తరంగాలు అమరావతి

రాష్ట్రంలో భూ కబ్జాలకు పాల్పడే వారికి ఇకపై కఠిన శిక్షలు పడనున్నాయి. ఈ మేరకు రూపొందించిన ఎపి ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ బిల్లుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన సచివాలయంలో బుధవారం జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం 1982 నాటి చట్టాన్ని రద్దు చేసి ,దాని స్థానంలో నూతన బిల్లును



## జార్ఖండ్‌లో ఉత్కంఠంగా ఎన్నికలు

. పోటాపోటీగా బీజేపీ,కాంగ్రెస్ ప్రచారం

రాంచీ,

జార్ఖండ్‌లో ఉన్నవి 81 సీట్లే. అక్కడ రెండువిడతల్లో ఈనెల 13, 20 తేదీల్లో పోలింగ్ జరపాలని ఎన్నికల సంఘం నిర్ణయించుకుంది. దీంతో ప్రచారహోరు సాగుతోంది. ఆదివాసులను విస్మరించినందునే అధికారాన్ని చేజార్చుకున్నానని బీజేపీ నమ్ముతున్నందున ఈ మారు వారి ఓట్లను సైతం అధికంగా కొల్లగొట్టేందుకు విశేషమైన ప్రయత్నం చేస్తోంది. జార్ఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి (యూసిసి)ని -మిగతా 2 లో


## ఈ ప్రభుత్వం అశాశ్వతం.. మేమే శాశ్వతం



- వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే
- ఆడించినట్లు ఆడితే చర్యలు తీసుకుంటాం
- కేటీఆర్ ఘాటు హెచ్చరికలు

తరంగాలు హైదరాబాద్,

ఈ ప్రభుత్వం అశాశ్వతం..మేమే శాశ్వతం..మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే.. అధికారులు ఒళ్లు ద్దర పెట్టుకుని పని చేయాలి. సిఎం రేవంత్ పదవి ఊడడం ఖాయం. ఆయన -మిగతా 3లో



## ట్రంప్‌కు మోదీ శుభాకాంక్షలు

ట్రంప్ గెలుపుతో భారత్ బంధం మరింత బలోపేతం

న్యూఢిల్లీ,

అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు ముగిశాయి. ఎన్నికల ఫలితాలు కూడా వెలువడుతున్నాయి. ఇప్పటి వరకూ వెలువడిన ఫలితాలన్నీ మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌కు అనుకూలంగానే ఉన్నాయి. అధ్యక్ష ఎన్నికల్లో మొత్తం 538 ఎలక్టోరల్ ఓట్లలో మెజారిటీ మార్కు 270. తాజా ట్రెండ్ ప్రకారం.. ట్రంప్ మెజారిటీ మార్క్ 270 ఓట్లను -మిగతా 2 లో



## దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

- నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్స్ వర్సిటీ
- సామాజిక న్యాయం కోసమే కులగణన సర్వే
- విద్యార్థులతో ముఖాముఖిలో సిఎం రేవంత్

హైదరాబాద్,

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్స్ కూడా అవసరమని అన్నారు. అందుకే యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ పెట్టమాని అన్నారు. విద్యార్థులకు ఇబ్బంది -మిగతా 2లో



## ఎన్నికల్లో ఇండియన్ అమెరికన్ల జోరు

ప్రతినిధుల సభకు ఆరుగురు ఎన్నిక

వాషింగ్టన్,

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఫలితాల్లో ఇండియన్ అమెరికన్లు జోరు చూపించారు. ప్రతినిధుల సభకు ఆరుగురు ఎన్నికయ్యారు. గతంలో ఆ సంఖ్య ఐదుగాఉండేది. శ్రీ తానేదార్, రాజా కృష్ణమూర్తి, రో ఖన్నా, డాక్టర్ అమిబెరా, ప్రమీలా జయపాల్ మరోసారి విజయం దక్కించుకున్నారు. -మిగతా 3 లో

## హైడ్రా నిర్మాణాలకు అనుమతి ఇవ్వదు

- బ్యాంకర్లు ఆందోళన చెందాల్సిన పనిలేదు
- స్వయం సహాయక సంఘాలకు రుణాలు పెంచాలి
- బ్యాంకర్లతో భేటీలో డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్,తరంగాలు

బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. హైడ్రా భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం -మిగతా 2 లో



తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్

(మొదటి తరువాయి)

పత్రికలు జరిపిన సర్వేలన్నీ ఆయనకు వ్యతిరేకమని తేల్చినా.. ప్రజలు మాత్రం అండగా నిలిచారు. కొంత విరామంతో ఒక అభ్యర్థి అమెరికా అధ్యక్ష స్థానంపై తిరిగి కూర్చోవడం 131 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. అంతేకాదు.. ఎన్నికలకు ముందు కోర్టు కేసులు ఇబ్బంది పెట్టినా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా చివరి వరకూ పోరాడారు. 2016 నాటి ఫలితాలకు భిన్నంగా ఈసారి పాపులర్ ఓటు కూడా ట్రంప్‌నకే లభించింది. ఆయనకు దాదాపు 51 శాతానికి పైగా ఓట్లు లభించగా.. ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ 47 శాతం వద్దే ఆగిపోయారు. సంప్రదాయ రిపబ్లికన్ రాష్ట్రాలను నిలబెట్టుకోవడంతో పాటు.. గంపగుత్తగా స్వింగ్ స్టేట్స్ ఏడింటా ట్రంప్ హవా నడిచింది. ముఖ్యంగా అమెరికాలో ద్రవ్యోల్బణం, ఉద్యోగాలు, వేతనాలు, అక్రమ చొరబాట్లు వంటి అంశాలు ఈ ఎన్నికల్లో తిరుగులేని విధంగా ప్రభావాన్ని చూపాయి.అరబ్, ముస్లింలు అధికంగా ఉన్న జార్జియాలో ఈసారి మొదటి నుంచి కమలా హారిస్ వెనుకంజ లోనే ఉన్నారు. గతంలో ఇక్కడ బైడెన్ హవా నడిచింది. కానీ, గాజా యుద్ధం విషయంలో డెమోక్రాట్ల వైఖరిపై వీరు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వీరిని బుజ్జగించేందుకు కమలా హారిస్ ప్రచారం చివరిలో కూడా తాను గాజాలో శాంతిని నెలకొల్పేందుకు వీలైనంతగా యత్నిస్తానని హామీ ఇచ్చారు. అదేమీ పెద్దగా ఫలితం చూపలేదు. మరో వైపు ట్రంప్ తాను అధికారంలోకి వస్తే వారం రోజుల్లో యుద్ధాన్ని ఆపేస్తానని హామీ ఇచ్చారు. దీనికి తోడు ఆయన హయాంలో అఫ్గాన్ యుద్ధాన్ని ఆపడం, మరే కొత్త యుద్ధంలోనూ అమెరికా తలదూర్చకుండా ఉండటం కూడా సానుకూలంగా మారింది. ట్రంప్ మద్దతుదారులు వలస అంశానికే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ విషయాన్ని ఏపీ ఓట్ కాస్ట్ ప్రజాభిప్రాయ సేకరణ కూడా వెల్లడించింది. వాస్తవానికి ఉత్తర అమెరికాలో అక్రమ వలసదారులు పెద్ద సమస్యగా మారారు. ఈ విషయాన్ని ట్రంప్ బలంగా వాడుకొన్నారు. జార్జియాలోని ప్రచారంలో మాట్లాడుతూ ఏకంగా 1798 నాటి ఎలియన్ ఎనిమీస్ యాక్ట్‌ను తాను మళ్లీ తెరపైకి తెస్తానని హామీ ఇచ్చారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్, జర్మనీ, ఇటలీ వాసులను కట్టడి చేయడానికి దీనిని వాడేవారు. దీని ప్రకారం అక్రమ వలసదారులు అమెరికన్లను హత్య చేస్తే .. వారికి మరణదండన విధిస్తారు. ట్రంప్ విదేశాంగ విధానంలో యుద్ధాలకు పెద్దగా ప్రాధాన్యం లేకపోవడం ఓటర్లను ఆకర్షించిన అంశం. ఇప్పటికే ఉక్రెయిన్, గాజా యుద్ధాల్లో ఆ దేశం పాత్ర ఎక్కువగానే ఉంది. ముఖ్యంగా కీవ్‌ను కాపాడేందుకు బిలియన్ల డాలర్ల సొమ్ము ఇవ్వడం సగటు అమెరికా వాసికి నచ్చలేదు. ట్రంప్ అధికారంలో ఉంటే రష్యాతో సరిగ్గా డీల్ చేసేవారని స్వింగ్ స్టేట్స్‌లో నిర్వహించిన సర్వేల్లో ఓటర్లు అభిప్రాయపడ్డారు. చైనా విషయంలో బైడెన్ అత్యంత బలహీనంగా కనిపించారు. మరోవైపు గతంలో ఏ నిర్ణయాన్ని అయినా రెండో ఆలోచన లేకుండా స్థిరంగా తీసుకోవడం ట్రంప్‌నకు స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్ తీసుకొచ్చింది. ట్రంప్‌ను విజయతీరాలకు చేర్చిన బలమైన అంశాల్లో ఆర్థిక వ్యవస్థ నిర్వహణ కూడా ఒకటి. 2020లో బైడెన్ అధికారం చేపట్టాక తీసుకొన్న నిర్ణయాలతో అమెరికా చాలా కాలం ద్రవ్యోల్బణం కారణంగా ధరల పెరుగుదలతో అవస్థపడింది. అప్పట్లో బైడెనామిక్స్ అంటూ డెమోక్రాట్ల విధానాలను హేళన చేసే పరిస్థితి తలెత్తింది. బైడెన్ పాలసీల కారణంగా తాము అవస్థలు పడ్డామని చాలా మంది ఓటర్లు వెల్లడించారు. ట్రంప్‌నకు అమెరికాలోని గ్రామీణ ఓటర్ల నుంచి బలమైన మద్దతు ఉంది. సర్వేలు ఎన్ని చెప్పినా అయోవా వంటి రాష్ట్రాల్లో ఆయనే విజయం సాధించడానికి ఇదే కారణంగా నిలిచింది. ఇక జార్జియా, కెంటకీ, నార్త్ కరోలినాల్లో ఇదే ఆయనకు ఆధిక్యం తీసుకొచ్చింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ చేసిన డొనాల్డ్ ట్రంప్ భారీ విజయం దిశగా దూసుకెళ్లారు. ఇప్పటికే ఆయన 300కుపైగా ఎలక్టోర్స్‌లో ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి 277 ఎలక్టోర్స్‌లో విజయం సాధించారు. గట్టి పోటీ ఇస్తారు అనుకున్న డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ కేవలం 226 ఎలక్టోర్స్ వద్ద ఉండిపోవాల్సి వచ్చింది. ఇంకా ఫలితం రావాల్సిన 35 ఎలక్టోర్స్‌లో కూడా ట్రంప్ హవా కొనసాగుతోంది. అమెరికా ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి పార్లమెంట్‌లో భారీ మెజారిటీ వచ్చింది.

# ఈ ప్రభుత్వం అశాశ్వతం.. మేమే శాశ్వతం

(మొదటి తరువాయి)

ఆడించినట్లు ఆడితే తరవాత మూల్యం చెల్లంఇచుకోక తప్పదు.. అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆడించినట్లు ఆడితే ఉన్నతాధికారుల ఉద్యోగాలు ఊడగొడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరించారు. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,మెగా కృష్ణారెడ్డిలు తెలంగాణను దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.. నీటి ప్రాజక్టుల పేరుతో ముఖ్యమంత్రి భారీ స్కాంలకు తెర తీశారని, మంత్రి పొంగులేటి రాఘవ కన్‌స్ట్రక్షన్స్, మెగా కృష్ణారెడ్డి కంపెనీలు పంచుకుంటున్నాయని విమర్శించారు. దీనిపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఎందుకు మాట్లాడటం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. భారీ స్కాంలు జరుగుతుంటే.. కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీశారు. క్యాబినెట్‌లో ఉంటే మంత్రి పొంగులేటి కంపెనీకి కాంట్రాక్టులు ఎలా ఇస్తారన్నారు. పొంగులేటి జైలుకు పోవటానికి రెడీగా ఉండాలన్నారు. వాళ్ళు, ఈళ్ళు జైలుకు పోతారని చెప్పటానికి పొంగులేటి ఎవరని ప్రశ్నించారు. పొంగులేటి ఏమైనా హోంమంత్రినా.. అని అన్నారు. బాంబులు పేల్చుడు కాదు.. ముందు పొంగులేటి జైలు పోవటానికి రెడీగా ఉంటాలని కేటీఆర్ అన్నారు. మూసీ ప్రాజెక్ట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆగమాగం అవుతున్నారని, మూసీ ప్రాజెక్ట్ కాంట్రాక్టు సైతం మెగా కృష్ణారెడ్డికి చెందిన ఈస్ట్ ఇండియా కంపెనీకి ఇవ్వనున్నారని అన్నారు. మహారాష్ట్ర, ఢిల్లీకి మూటలు వెళ్తున్నాయని, తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్‌లను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటామని, పొంగులేటిపై ఈడీ రైడ్స్ జరిగితే చర్యలు ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరం నీళ్లను గండి పేటలో కలిపి మూసీలోకి పంపిస్తారంట.. దీనికోసం రూ. 5,500 కోట్లు ఖర్చు చేస్తారంట.. ఇది మరొక కుంభకోణమని కేటీఆర్ ఆరోపించారు. కొండ పోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్ తెచ్చేందుకు రూ. 11 వందల కోట్లతో ఖర్చుతో అన్ని సిద్ధం చేశామని తెలిపారు. కానీ పెద్ద ఎత్తున కుంభకోణం చేసేందుకే దీన్ని రూ. 5,500 కోట్లకు పెంచారని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అన్న మేఘా సంస్థకే ఇవ్వటానికి అన్ని ఒప్పందాలు కుదుర్చు కున్నారని చెప్పారు. ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్లు రేవంత్ రెడ్డి చెప్పినట్లు సంతకం పెడితే మేము అధికారంలోకి వచ్చాక విచారణ తప్పదని.. వాళ్ల ఉద్యోగాలు ఊడటం ఖాయమని హెచ్చరించారు. ఎక్కడ బిడ్ లు చేస్తున్నారో ఆ సంస్థ పేరు కూడా మాకు తెలుసని చెప్పారు.. ఆరు గ్యారంటీలకు, హామీలు అమలు చేసేందుకు, ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు కూడా పైసలు లేవని రేవంత్ రెడ్డి అన్నారని కేటీఆర్ తెలిపారు. కానీ మూసీ ప్రాజెక్ట్ కోసం మాత్రం ఆగమేఘాల మీద పనులు చేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. దాన్ని కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అయిన మేఘా ఇవ్వటానికి అన్ని సిద్ధం చేసుకున్నారని మండిపడ్డారు. ఇప్పటికే మన వద్ద నుంచి మహారాష్ట్ర కు మూటలు పోయాయని.. ఢిల్లీకి కూడా ఈ కంపెనీ ద్వారా మూటలు పంపిస్తారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈస్ట్ ఇండియా కంపెనీ అని నువ్వు అన్న సంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

(మొదటి తరువాయి)

లేకుండా నాణ్యమైన భోజనం కోసం డైట్ ఛార్జీలు పెంచామని అన్నారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. అందరికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అందుకే డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. 21వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్లు చెప్పుకొచ్చారు. 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు సూచించారు. సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహిస్తోందని.. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే అకడమిక్ ఇయర్ లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. చదువుతో పాటు స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. అందుకే విద్యార్థి, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. టాటా ఇనిస్టిట్యూట్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తు న్నామని.. సాంకేతిక నైపుణ్యంతో పాటు ప్రభుత్వం ఉద్యోగ భద్రతను కల్పిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి.. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని వారిని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాం.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. ఇవాళ్టి విద్యార్థులు రేపటి పౌరులుగా మారి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. సచివాలయం రాష్ట్రానికి గుండెకాయ లాంటిది. ఉన్నత చదువులు చదివి భవిష్యత్ లో మీరు సచివాలయంలో అడుగు పెట్టాలని? పరిపాలనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నా. గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా 100కు డయల్ చేసి సమాచారం అందించండి. వ్యసనాలకు బానిసైతే జీవితాలు నాశనం అవుతాయి. ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతను అలవరచుకోవాలి. 14 నవంబర్ న 15వేల మంది విద్యార్థులతో ఒక మంచి కార్యక్రమం తీసుకుంటున్నాం. అదే రోజు ఫేజ్-2 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేయబోతున్నామని సీఎం తెలిపారు.

## హైడ్రా నిర్మాణాలకు అనుమతి ఇవ్వదు

(మొదటి తరువాయి)

చేశారు. బుధవారం ప్రజా భవన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీహెచ్ఎంసీ, టౌన్‌ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయని, ఏ ప్రభుత్వమైనా వీటిని కొనసాగిస్తాయని వివరించారు. హైడ్రా సెక్యూరిటీ, ట్రాఫిక్ నియంత్రణ, అక్రమార్కులు పార్కులు, సరస్సులు ఆక్రమించుకోకుండా చూస్తుందని తెలిపారు. ప్రభుత్వంలోని కొన్ని శాఖలకు బ్యాంకింగ్ రంగం ద్వారా చేయూతను అందించాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలనేదే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశమన్నారు. స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు భట్టి విక్రమార్క..

## ఎన్నికల్లో ఇండియన్ అమెరికన్ల జోరు

(మొదటి తరువాయి)

వారితో పాటు న్యాయవాది అయిన సుహాస్ సుబ్రహ్మణ్యం వర్జీనియా 10వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి డెమోక్రటిక్ పార్టీ తరఫున గెలుపొందారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి మైక్ క్లాన్సీపై విజయం సాధించారు. ఈ సరికొత్త విజయంతో సమోసా కాకస్ అంటే ప్రతినిధుల సభ, సెనెట్‌కు ప్రాతినిధ్యం వహించే ఇండియన్ అమెరికన్ల గ్రూప్‌లో సభ్యుల సంఖ్య ఆరుకు చేరింది. కాలిఫోర్నియాలోని 6వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి డాక్టర్ అమిబెరా మరోసారి బరిలో నిలిచి, ఏడోసారి విజయం సాధించారు. 59 ఏళ్ల అమి 2013 నుంచి ఈ స్థానంలో విజయం సాధిస్తున్నారు. ఇక భారత సంతతికి చెందిన మరో నేత రాజా కృష్ణమూర్తి హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో విజయం సాధించారు. ఇల్లినోయీ 8వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి ఆయన డెమోక్రటిక్ పార్టీ తరఫున పోటీ చేసి గెలుపొందారు. రిపబ్లికన్ పార్టీకి చెందిన ప్రత్యర్థి మార్క్ రిక్‌ను ఓడించారు. 2016లో తొలిసారి ఆయన అక్కడినుంచి ప్రతినిధుల సభకు వెళ్లారు. వాషింగ్టన్ రాష్ట్రంలోని 7వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి ప్రమీలా జయపాల్ గెలుపొందారు. 2017 నుంచి ఆమె ఈ స్థానాన్ని నిలబెట్టుకొంటూ వస్తున్నారు. 59 ఏళ్ల ఆమె డెమోక్రటిక్ పార్టీలో శక్తిమంతమైన నేతగా ఇప్పటికే ఎదిగారు. కాలిఫోర్నియాలోని 7వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి రో ఖన్నా పోటీలో నిలిచారు.

## తెలంగాణలో కులగణన సర్వే ప్రారంభం

(మొదటి తరువాయి)

పంచాయితీ ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో రేవంత్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి ప్రారంభించారు. ఎన్యుమరేటర్లకు సర్వే కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నుంచి సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని.. 150 ఇండ్లకు ఒక ఎన్యుమరెటర్ సర్వే వివరాలు తీసుకుంటున్నారని తెలిపారు. మొదటి మూడు రోజులు ఇండ్లకు స్టిక్కర్ అంటిస్తారన్నారు. ఆ తర్వాత ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తారన్నారు. ఈ సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి 17 లక్షల 44 వేల ఇళ్లు ఉన్నాయని.. సర్వే కోసం 87 వేల 900 ఎన్యుమరెటర్లు నియమించామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 28 లక్షల ఇండ్లు ఉండగా 19 వేలకుపైగా ఎన్యుమరేటర్లు నియమించామని తెలిపారు. ఈ సర్వే ద్వారా వచ్చే డేటాతో అన్ని వర్గాల వారికి భవిష్యత్‌లో న్యాయం జరిగేలా చేస్తామన్నారు. కొందరు ఈ సర్వేను రాజకీయం చేయాలని చూస్తున్నారని.. వారి మాటలు ప్రజలు నమ్మొద్దన్నారు. సర్వేలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రతిపక్షాలు తనను అడగాలని అన్నారు.

## జార్ఖండ్‌లో ఉత్కంఠంగా ఎన్నికలు

(మొదటి తరువాయి)

అమలుచేస్తానని ప్రకటించిన ఆ పార్టీ దానినుంచి ఆదివాసులను మాత్రం మినహాయించింది. ఇందుకు పూర్తిభిన్నంగా జెఎంఎం ఆదివాసులకు 1932 నాటి ఖతియాన్ విధానం ఆధారంగా సర్నామత నియమావళి ని అమలుచేసి ఒక ప్రత్యేక ఆదివాసీ మత గుర్తింపునకు హామీ పడుతోంది. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం ఐదు ఎస్టీ రిజర్వుడు సీట్లనూ ఇండియా బ్లాక్ గెలుచుకున్న విషయం తెలిసిందే. జెఎంఎం-కాంగ్రెస్ కూటమి ఏలుబడిలో అన్ని రకాలుగా అన్యాయమైపోయిన ఆదివాసుల ప్రయోజనాలను పరిరక్షించేది తానేనని బీజేపీ చెబుతోంది. ఇక భూకుంభకోణంలో హేమంత్ సొరేన్ అరెస్టు, సుప్రీంకోర్టువత్తో విడుదల కావడం, హేమంత్ భార్య కల్పనా సొరేన్ తెరమీదకు రావడం ఇత్యాది పరిణామాలు నిజానికి జెఎంఎంకు కొత్తశక్తిని ఇచ్చాయి. మహిళా ఓటర్లను ఆమె బలంగా ఆకర్షించగలుగుతున్నదని అంటారు. అయితే, ఓబీసీలు, ఎగువకులాల ఓట్లు అధికంగా బీజేపీపక్షాన ఉన్నందున ఇండియా కూటమిని ఆదుకోవాల్సింది ప్రధానంగా రాష్ట్రజనాభాలో దాదాపు 27శాతంగా ఉన్న ఆదివాసులే. హేమంత్ సొరేన్ మీద కేసులు, అనంతరం చంపయ్ సొరేన్ బీజేపీలో చేరడం ఇత్యాది పరిణామాల మీద జార్ఖండ్ వాసులు ఏ తీర్పు ఇచ్చారో నవంబరు 23న తేలుతుంది.

## సైబర్ నేరస్థులతో జాగ్రత్త

(మొదటి తరువాయి)

అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కోసం చిత్రీకరించిన వీడియోలను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ సమ్మిట్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సమ్మిట్ ద్వారా ప్రజలకు సైబర్ మోసాలపై మరింత అవగాహన కల్పించే అవకాశం ఉంటుందని మంత్రి అభిప్రాయపడ్డారు. హ్యాక్ 2.0 కార్యక్రమానికి టాలీవుడ్ నటుడు అడివి శేష్ సైతం హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. 'సైబర్ నేరాల నిర్మూలనకు హ్యాక్ సమ్మిట్‌లో నిపుణుల సూచనలు, సలహాలు కీలకం అవుతాయి. సైబర్ సెక్యూరిటీకి వారి అమూల్యమైన సూచనలు ఎంతో అవసరం. సైబర్ నేరాలు కట్టడి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోంది. టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా మంచి ఫలితాలను సాధిస్తున్నాం. హైదరాబాద్ రియల్ గ్లోబల్ సైబర్ సిటీగా రూపొందుతోంది. ప్రజా శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని అన్నారు. సైబర్ మోసాలకు గురి కాకుండా తెలంగాణ ప్రజలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంది. మనల్ని మోసం చేసేందుకు కేటుగాళ్లు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటారు. మాటలు చెప్పి బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తారు. అపరిచితుల నుంచి వచ్చే ఎటువంటి ఫోన్ కాల్స్, మెయిల్స్ లేదా మెసేజ్‌లకు స్పందించవద్దు. ఒకవేళ స్పందిస్తే బ్యాంకు ఖాతాల్లోని నగదును ఇట్టే మాయం చేస్తారు. . ఈ సంవత్సరం రూ.35.8 కోట్లు బాధితులకు తిరిగి ఇచ్చామఅని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ పాల్గొన్నారు. ౦

## ట్రంప్‌కు మోదీ శుభాకాంక్షలు

(మొదటి తరువాయి)

సాధించారు. దీంతో ట్రంప్‌నకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే సమయంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం డొనాల్డ్ ట్రంప్‌కు ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. చరిత్రాత్మక విజయం పొందిన నా మిత్రుడికి హృదయపూర్వక అభినందనలు అంటూ ట్వీట్ చేశారు. 'చరిత్రాత్మక ఎన్నికల విజయం సాధించిన నా మిత్రుడు డొనాల్డ్ ట్రంప్‌కు హృదయపూర్వక అభినందనలు. మీ మునుపటి పదవీకాల విజయాలకు అనుగుణంగా.. భారత్, అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి మన సంబంధాలకు పునరుజ్జీవం కల్పించడానికి నేను ఎదురుచూస్తున్నాను. ప్రజల అభివృద్ధి, శ్రేయస్సు, ప్రపంచ శాంతి, సుస్థిరత్వం కోసం కలిసి పనిచేద్దాం' అంటూ రాసుకొచ్చారు. ఈ ట్వీట్‌కు గతంలో పలు వేదికల్లో ఇద్దరూ కలిసి దిగిన ఫొటోలను మోదీ పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది. మరోవైపు ఎన్నికల ఫలితాలపై ట్రంప్ స్పందించారు. ఈ మేరకు ఫ్లోరిడాలోని పామ్ బీచ్‌లో తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగించారు. తన గెలుపు రాజకీయ విక్టరీ అని పేర్కొన్నారు. అసాధారణ, శక్తివంతమైన తీర్పును అమెరికా ప్రజలు అందించినట్లు ట్రంప్ తెలిపారు. తమ జీవితాల్లో ఇదో ముఖ్యమైన రోజు అని ఓటర్లు భావిస్తారని ఆయన చెప్పారు. అమెరికా చరిత్రలో ఇది స్వర్ణయుగం కాబోతుందన్నారు. ఈ అత్యద్భుత విజయం అమెరికా ప్రజలకు చెందుతుందని, దీంతో అమెరికాను మరోసారి మళ్లీ ఉన్నతంగా నిలిపే అవకాశం వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. సేనేట్‌లోనూ తమ పార్టీ విజయం సాధించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. దేశానికి జరిగిన గాయాలకు చికిత్స చేయనున్నట్లు ట్రంప్ తెలిపారు. బోర్డర్ సమస్యలను పరిష్కరించనున్నట్లు వెల్లడించారు.

# మతోన్మాద ఫాసిస్టు పాలకులకు "ప్రజా ఉద్యమాలే ప్రత్యామ్నాయం"

**-కమ్యూనిస్టు వామపక్ష సామాజిక శక్తుల ఐక్యత తక్షణ అవసరం...**
**-ఈనెల 7న హైదరాబాదులో జాతీయ సెమినార్...**
**-యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున...**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** దేశంలో పెరిగిపోతున్న మతోన్మాద నియంతృత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కోవాలంటే కమ్యూనిస్టు వామపక్ష సామాజిక శక్తులు ఐక్యంగా బలమైన ప్రజా ఉద్యమాలను చేపట్టాలని, అందుకోసమే ఎంసిపిఐ(యు) కృషి చేస్తున్నదని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని, ఈ క్రమంలో పేద మధ్యతరగతి ప్రజల సమస్యలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు కేంద్రంలోని బిజెపి మతోన్మాద ఫాసిస్టు విధానాలకు పాల్పడుతూ భారతదేశ ప్రజాస్వామ్యాన్ని,లౌకికత్వాన్ని కాలరాస్తుందన్నారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర పన్నుతున్నదని, కష్టజీవుల హక్కుల కోసం దేశ సంపద రక్షణ కోసం పోరాడే శక్తులపై నియంతృత్వాన్ని, నిర్బంధాన్ని ప్రయోగిస్తూ హిట్లర్ పాలనను తలపిస్తుందని అన్నారు. స్వదేశీ విధానం అంటూనే దేశ సంప్రదాయాలను, సంస్కృతిని ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో దేశ ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులు, సామాజిక శక్తులు,వామపక్ష పార్టీలు ఐక్యంగా ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని,అందులో భాగంగానే ఎంసిపిఐ(యు), ఆర్ ఎం పి ఐ పార్టీలు కమ్యూనిస్టు కోఆర్డినేషన్ (సిసిసి)గా ఏర్పడి పనిచేస్తున్నాయన్నారు. ఈ క్రమంలో నవంబర్ 5,6,7వ తేదీల్లో కమ్యూనిస్టు కో ఆర్డినేషన్ కమిటీ (సిసిసి) జాతీయ సమావేశాలు హైదరాబాదులోని ఓంకార్ భవన్ లో జరుగుతున్న సందర్భంగా నవంబర్ 7న అక్టోబర్ విప్లవం గుర్తు చేసుకుంటూ 'ప్రస్తుత రాజకీయ పరిస్థితులు-మతోన్మాద ఫాసిస్టు కార్పోరేట్ శక్తుల ప్రమాదం-వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం" అనే అంశంపై సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నట్లు దీనికి అన్ని కమ్యూనిస్టు పార్టీల జాతీయ నాయకులు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ జాతీయ సెమినార్ జయప్రదం చేయడానికి కార్యకర్తలు కదిలి రావాలని పిలుపునిచ్చారు.

## బీసీ నేత లింగంగౌడ్ ప్రత్యేక పూజతో కులగణన కుటుంబ సర్వే విజయవంతం కావాలని ఆకాంక్ష..



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్, జోగులాంబ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేటి నుంచి ప్రారంభమైన సమగ్ర కుటుంబ కులగణన సర్వే విజయవంతంగా జరిగేందుకు ఆటంకాలు రాకుండా చేయాలని ఆయన ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ, బీసీల లెక్కలు తేలితేనే వారికి రావాల్సిన వాటా, హక్కులు, విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు వంటి అనేక రంగాల్లో అభివృద్ధి చెందే అవకాశాలు ఉంటాయి. బీసీలకు కోట కేటాయించాలంటే బీసీల డేటా అవసరం. ఈ సర్వే ద్వారా బీసీలకు అత్యుత్తమ ఫలితాలు అందించేందుకు ఉపయోగపడుతుంది" అని చెప్పారు. తెరసిన దశాబ్దకాలంగా బీసీ ఉద్యమం, దేశవ్యాప్తంగా కులగణనను చేపట్టాలని ఆందోళనలు చేసిన నేపథ్యంలో, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో హర్షకరమని లింగంగౌడ్ అన్నారు. ఈ సర్వే సమగ్రంగా, స్పష్టంగా లెక్కించాలి

## చెడుపల్లి ఇద్దయ్య దశదినకర్మ హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు చెడుపల్లి ఎలేందర్ తండ్రి ఇద్దయ్య దశదినకర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటం వద్ద కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు పుష్పగుచ్చం సమర్పించి, నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తరాల సుధాకర్, భాస్కర్, సారయ్య,శంకర్ తదితరులు ఉన్నారు.

## వర్ధన్నపేట మున్సిపాలిటీ కమీషనర్ గా ఇ.సుధీర్ కుమార్

**-శుభాకాంక్షలు తెలిపిన మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ...**





**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:** వర్ధన్నపేట మున్సిపాలిటీ నూతన కమీషనర్ గా ఇ.సుధీర్ కుమార్ బుధవారం భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ, వార్డు కౌన్సిలర్లు కమీషనర్ సుధీర్ కుమార్ కు పూల బొకే అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, మంచాల రామకృష్ణ, తుమ్మల రవీందర్,తోటకూరి రాజమణి, బిజెపి పార్టీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి సత్యం,మాజీ కోఆప్షన్ నెంబర్,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వర్ధన్నపేట మండల అధ్యక్షుడు అన్వర్, నాయకులు బిక్షపతి,శ్రీనివాస్, దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేటర్ల పనిని పరిశీలించిన ప్రత్యేక అధికారి



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :** మండల కేంద్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా ఈ రోజు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను జాఫర్గడ్, తిమ్మం పేట గ్రామాల ఎన్యుమరేటర్ ల పనిని పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి రాధా కిషన్ , ఎంపిడిఓ సూపరింటెండ్.




తరంగాలు
Tharangalu Daily News Paper

## శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానంలో నూతన కమిటీ ఏర్పాటు..



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ శాంతినగర్ ఎన్ఎస్పి క్యాంపు శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానంలో నూతన ఆలయ కమిటీని ఏర్పరచడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా ఉప్పల శ్రీనివాస్, నూతన అధ్యక్షుడిగా గొల్లగోపు సాయిలు, ఉపాధ్యక్షుడిగా గార్లపాటి ఉమాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఇటువంటి రవీందర్ నియమితులయ్యారు. సలహాదారులుగా లక్ష్మమ్మ, ఉప్పల నారాయణ, జలగం వసంత్, పలుగుబెల్లి మట్టయ్య, కంచుకట్ల శ్రీనివాస్, గుర్రం గోవర్ధన్, గోనుగుంట్ల మాధవరావు, జనార్ధన్, చామల సైదులు వంటి ప్రముఖులు ఈ కమిటీకి మద్దతు ఇవ్వడం జరిగింది.కమిటీ సభ్యులుగా గార్లపాటి పావని, మందడి కవిత, స్రవంతి, ఈ విజయలక్ష్మి, పి విజయ, ఆరాధ్య, హేమ, కళమ్మ, సైదాచారి, చిట్టిపోలు సీతారామయ్య, కొప్పోజు రాము, ఉప్పు రమేష్, విష్ణు, తాటి శ్రీనివాస్, అంజయ్య, ఆంజనేయులు, రాజు, వేలాద్రి వంటివారు నియమితులయ్యారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా కౌన్సిలర్లు, పొదల వెంకన్న, సత్యం, ఉదయభాస్కర్, పొదిలి శ్రీనివాస్, 28వ వార్డు ఇంచార్జ్ బలుగూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాలు వంటి అంశాలపై చర్చించబడింది.

## సైబర్ మోసాలకు గురికావద్దు

**-కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్**



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**



కేసముద్రం మండలం ఆదర్శ పాఠశాల కల్వల నందు కేసముద్రం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మురళీధర్ రాజ్ పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. డయల్ 100,బాలిక సంరక్షణ, మైనర్ వ్యాహాలు,ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ విద్యార్థులు వాడవద్దనీ సూచించారు. డీపీ ఫోటోలు ఎప్పుడు కూడా పెట్టవద్దనీ, మార్ఫింగ్ జరిగి చాలా మోసపోతున్నారు కాబట్టి విద్యార్థి దశ నుండి మంచి అలవాట్లు నేర్చుకొని తెలిపారు.ఇతరులకు తోడ్పడుగా ఉండాలని,త్రిబుల్ రైడింగ్ చేయవద్దనీ,అలా చేసిన మీ తల్లిదండ్రులు జైలుకు వెళ్లే ప్రమాదం ఉందన్నారు.పాఠశాల ఆవరణలో షీ టీం వారు ఎప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు కాబట్టి చాలా జాగ్రత్తగా ఉండాలి తెలియజేశారు.అనంతరం ఎస్ఐని కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ ఉపాధ్యాయ బృందం శాలువతో ఎస్సైని సన్మానించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**-అందజేసిన డిసిసి ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన సారగండ్ల నవీన్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది.డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి వారి కుటుంబ సభ్యులకు 5,000/వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర నరసింహ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి సురేష్ , దామెర అంజయ్య, పరమేశ యూత్ అధ్యక్షులు రేఖ మచ్చ గిరి ఎర్ర సాయి మాటూరు సాయి నిమ్మల గుట్ట చిలకమర్రి శ్రీనివాస్ చారి బండి రవి బుర్ర శ్రీకర్ బోగారం ఎల్లయ్య క్యాదరి నరేష్ బుర్ర శివ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యం



**-వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య...**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్ :**
జీవితాన్ని తీర్చిదిద్దేది పుస్తకమే.. సమాజ మార్పులోనూ ముఖ్యపాత్ర పోషిస్తుంది..శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా.. పుస్తక పఠనంతో వచ్చే జ్ఞానం శాశ్వతం అని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. జాతీయ పుస్తక వారోత్సవాలు, బాలల దినోత్సవం సందర్భంగా హనుమకొండ అశోకా కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన నవచేతన పుస్తక ప్రదర్శనను ఎంపి డాక్టర్ కడియం కావ్య దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యం అవుతుందని అన్నారు.పుస్తకాలు విజ్ఞాన నేస్తాలని, సాంకేతికత ఎంతగా పెరిగినా పుస్తకాలకు ఉన్న ప్రాధాన్యత తగ్గలేదని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను, ఉపాధ్యాయులు తమ విద్యార్థులను పుస్తకాలు చదివేలా ప్రోత్సాహించాలని, పుస్తక పఠనం పెరగడం ద్వారా మెరుగైన, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని చెప్పారు. ప్రముఖ ప్రచురణ సంస్థలకు చెందిన అనేక రకాల పుస్తకాలు, ప్రపంచంలో పేరుపొందిన గొప్ప రచయితల పుస్తకాలు ఈ పుస్తక ప్రదర్శనలో అందుబాటులో ఉంచారని, ప్రత్యేక తగ్గింపు ధరలతో వీటిని పాఠకులకు అందించడం అభినందనీయమని అన్నారు. పుస్తక ప్రియులు, విద్యార్థులు, విద్యాసంస్థలు, గ్రంథాలయాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వివేక్ వ్యాఖ్యలను ఖండించిన నేతకాని మహర్ సంక్షేమ సంఘం నాయకులు



**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్**
చెన్నూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట్ స్వామి గారు నేతకానిల ను మాల నేతకానిలుగా మార్చాలి అనడాన్ని పూర్తిగా ఖండిస్తూ. భీమారం మండల కేంద్రంలోని, స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపిన. నేతకాని మాహర్ సంక్షేమ సంఘం నాయకులు, ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్ ఆదేశాల మేరకు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కామెర శ్రీనివాస్, మాట్లాడుతూ.. స్థానిక చెన్నూరు ఎమ్మెల్యే నేతకానిలను చిన్న చూపు చూస్తున్నారని నేతకానిలను మాల నేతకానిలుగా గుర్తించాలి. అని అనడాన్ని పూర్తిగా ఖండిస్తూ నేతకాని మాహర్ సంక్షేమ సంఘం నుండి పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గెలిచే వరకు నేతకానిల పాట పాడి గెలిచినంక నేతకానిలను విస్మరించడమే కాకుండా తెలంగాణలో 20 లక్షల పైబడిన నేతకాని లకు నేతకానిప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని తెలంగాణ రాజధాని హైదరాబాదులో స్థానిక నేతకాని భవనం కట్టిస్తామని సంవత్సర కాలం అవుతున్నప్పటికీ, ఈ హామీలను నెరవేర్చక పోగా నేతకానిల అస్తిత్వంపై దెబ్బతీయడానికి ప్రయత్నం చేస్తున్నాడం సరైనది కాదని, ఇప్పటికైనా నేతకానిల పట్ల చిన్నచూపు చూడడం మనని పక్షంలో నేతకానిలు చూస్తూ ఉండరని స్థానికంగా ఎమ్మెల్యే ని అడ్డుకోవడం, జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో "నేతకాని మాహర్ సంక్షేమ సంఘం"రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కామెర శ్రీనివాస్, మండల మాజీ అధ్యక్షులు అనపర్తి తిరుపతి, రాష్ట్ర యువజన అధ్యక్షులు అనపర్తి యువరాజు, నియోజకవర్గ యువజన అధ్యక్షులు కుమ్మరి సంతోష్, యువజన నాయకులు, డోర్కే మోహన్ గారు, స్థానిక మహిళలు మరియు నేతకాని కుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడటమే టోల్ ప్లాజా వర్కర్స్ యూనియన్ లక్ష్యం



**రఘునాథపల్లి/తరంగాలు**
హనుమకొండ -హైదరాబాద్ జాతీయ రహదారి (ఎన్ హెచ్ 163)పై ప్రయాణించే వాహన దారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటమే టోల్ ప్లాజా వర్కర్స్ యూనియన్ యొక్క ముఖ్య ఉద్దేశమని కోమల్ల టోల్ ప్లాజా వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎర్రోళ్ల కుమార్ గౌడ్ అన్నారు.బుధవారం మండలంలోని కోమల్ల టోల్ ప్లాజా వద్ద టోల్ ప్లాజా లో పనిచేసే ప్రైవేట్ ఉద్యోగులు అందరు కలిసి నూతనంగా కోమల్ల టోల్ ప్లాజా వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేయడం జరిగింది.టోల్ ప్లాజా వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా ఎర్రోళ్ల కుమార్ గౌడ్ ను అందరు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అదే విదంగా టోల్ ప్లాజా వర్కర్స్ యూనియన్ అధ్యక్షునిగా మహ్మద్ సమీర్ అలీ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షుడిగా తాళ్లపల్లి పృథ్వీరాజ్, జనరల్ సెక్రటరీగా గడ్డం కరుణాకర్, జాయింట్ సెక్రటరీగా బండి శ్రవణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆకునూరి రాజు, చాతరబోయిన నాగేష్, కోశాధికారిగా తాళ్లపల్లి ఉదయ్ కుమార్ ను ఎన్నుకోవడం జరిగింది. టోల్ ప్లాజా వర్కర్స్ యూనియన్ ఏర్పాటుతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

## నేతకాని సమాజానికి ఎమ్మెల్యే వివేక్ క్షమాపణ చెప్పాలి



**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్**
మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిన్న ఎస్సీ కులగణలో భాగంగా చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, చేసిన మాల నేతకాని, అనే విషయాన్ని తీవ్రంగా ఖండిస్తూ, నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వివేక్ మాట్లాడిన మాటలు తక్షణమే వెనక్కి తీసుకోవాలి మాల వేరు నేతకాని వేరు పెద్దపల్లి పార్లమెంటులో ఉన్న నేతకాని కులాస్తులను ఓట్లని, వాడుకొని రాజకీయంగా, ఎదిగి ఇన్ని సంవత్సరాలుగా, రాజకీయ చేస్తూ మా జాతిని అవమనపరిచిన, ఎమ్మెల్యే వివేక్ తక్షణమే క్షమాపణ చెప్పాలని అన్నారు. అయ్యా వివేక్ గారు ఇప్పుడు ఇలా మాట్లాడడం సిగ్గుచేటుగా ఉంది, నేతగాని, సమాజానికి రాజకీయ అవకాశాలు లేకుండా చేస్తున్నారు, అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## ఓటర్ అవగాహన (చైతన్య) సదస్సు




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**



మీనా ఇంజనీరింగ్ కళాశాలలో ఓటర్ అవగాహన(చైతన్య ) సదస్సును స్వీప్ నోడల్ అధికారి మరియు మిర్యాలగూడ డి ఎల్ పి ఓ రాఘవరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి మాట్లాడుతూ యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని ఓటు రూపంలో దానిని సక్రమంగా వినియోగించుకొని సుపరిపాలన అందజేసే ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని, కుల, మత, వర్గ, వర్ణ, ప్రాంతలకు అతీతంగా ఓటు హక్కును వినియోగించుకోవడంతోపాటు మీ పరిసరాలలో ఉన్న వ్యక్తులను కూడా చైతన్యవంతం చేయవలసిన బాధ్యత అంబాసిడర్స్ పై ఉందని, అందుకోసం భారత ఎన్నికల సంఘం పౌరులకు కల్పించిన వివిధ రకాలైన యాపులను వినియోగించుకొని ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత అంబాసిడర్స్ గా యువతపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరి బాబు, ఎంఈఓ బాలు, మాస్టర్ శిక్షకులుగుడిపాటి కోటయ్య,డి.టి కల్పన,ఫణి మీనా ఇంజనీరింగ్ కాలేజీ సిబ్బంది, డివిజనల్ పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI : TELTEL / 2022 / 83463

# సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలు సహకరించాలి

-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా...

-పలు గ్రామాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించిన కలెక్టర్



**తరంగాలు /పర్వతగిరి:**
సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజలు భాగస్వాములై ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా కోరారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో క్షేత్ర స్థాయిలో గృహాల గుర్తింపు,స్టిక్కరింగ్ ప్రక్రియను పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు గణకులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని పరిశీలించారు. సర్వే అయిన ప్రతి ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు. పత్రంలో ఉన్న ప్రశ్నలను సరిగ్గా నింపుతున్నారా లేదా అని ఫామ్ ను తీసుకొని కలెక్టర్స్వయంగా పరిశీలించారు.ప్రతి ఇంటిలోని ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించాలని,సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని,వారికి అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు.నింపిన షెడ్యూల్ ఫారం జాగ్రత్తగా భద్రపరచాలని,ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. సామాజిక ,ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మొదటి దశలో బుధవారం నుండి ఈ నెల 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని,రెండవ దశలో ఈ నెల 9వ తేదీ నుండి సర్వేచేసి ప్రతి కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని సమగ్ర సర్వే షెడ్యూల్ ద్వారా సేకరిస్తారని తెలిపారు. జిల్లాలోని 3 అర్బన్ (జిడబ్ల్యూ ఎంసీ, వర్ధన్నపేట,నర్సంపేట మునిసిపాలిటీ లు),11 మండలాల్లోని మొత్తం సుమారు 2 లక్షల 64 వేల ఇండ్ల సర్వే నిర్వహణకు 1841 ఎన్యూమరేషన్ బ్లాకులు ఏర్పాటు చేసి సర్వే నిర్వహణకు 1841 మంది ఎన్యూమరేటర్లును నియమించామని, రిజర్వ్ లో 184 మందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పర్యవేక్షణకు 184 మంది, రిజర్వ్డ్ లో 20 మందిని నియమించినట్లు తెలిపారు. ఎన్యూమరేటర్లగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, విఓఎస్ లను నియమించినట్లు తెలిపారు. గణనకు 150 ఇళ్లను ఒక ఎన్యూమరేషన్ బ్లాక్ గా కేటాయించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పి సీఈఓ సర్వే నోడల్ అధికారి రామిరెడ్డి, సిపిఓ గోవింద రాజన్, ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్, ఎమ్మార్వో వెంకట స్వామి,ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏ పీఓ సుశీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రఘు, ఎన్యూమరేటర్లు, అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు, గ్రామస్థాయి అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివోఏ లు, గ్రామ పెద్దలు, మహిళలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మణిగండ్ల గుట్టలను మైనింగ్ సంస్థలకు లీజుకు ఇవ్వొద్దు

-గొర్రెలమేకల పెంపకందారులకు,భూమిలేని పేదలకు కేటాయించాలి

-గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం జిల్లా కమిటీ

-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామ రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 580లోని సుమారు 150 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మణిగండ్ల గుట్టను మైనింగ్ సంస్థలకు లీజుకు ఇవ్వకూడదని, గొర్రెల మేకల కాపారులకు, భూమిలేని నీరుపేదలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దయ్యాల నర్సింహ్మా, మద్దెపురం రాజు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం గొర్రెల మేకల పెంపకందారుల సంఘం,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా,మండల కమిటీల ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి గుట్టలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్ల రేపాకతో పాటు మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం,పైల్వాన్ పురం మాందాపురం,టేకుల సోమారం మొదలైన ఆరు గ్రామాలకు సంబంధించిన వేలాది గొర్రెల,మేకల మందలకు అనేక సంవత్సరాల నుండి పచ్చి మేతను అందిస్తున్న ఈ గుట్టలను ముప్పై సంవత్సరాల కిందట అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 559 జీవో ప్రకారం స్థానిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాలకు మేతకోసం కేటాయించాలని పోరాడి సాధించుకున్నారని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం గొర్రెల మార్కెట్ కోసం పది ఎకరాల స్థలం కేటాయించిందని గుర్తు చేశారు.సహజంగా ఏర్పడ్డ ప్రకృతి సంపదను నాశనం చేసి చెట్లను నరికి,మట్టిని తవ్వి,గుట్టల అవశేషాలను మాయం చేసే ప్రయత్నాలను ఆయా గ్రామాల ప్రజలు ఐక్యంగా ఉండి తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.అక్టోబర్ 20న నిర్వహించిన గ్రామసభలో జిల్లా పర్యావరణ శాఖ అధికారులు స్థానికేతరులతో పెట్టుబడిదారులకు అనుకూలంగా తీర్మానాలు రాయించే ప్రయత్నాలను స్థానిక ప్రజలు నిరసన తెలపగా అక్కడి నుండి అధికారులు వెళ్లిపోయారని తెలిపారు.ఈ గుట్టలను మైనింగ్ సంస్థలకు లీజుకు ఇవ్వడం వల్ల పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం వల్ల పంట పొలాలు దుమ్ము దూళితో నిండి నాశనం అవుతాయని అన్నారు. దాంతోపాటుగొర్రెలు, మేకలు,పాడి పశువులు శ్వాస జీర్ణకోశ వ్యాధులతో గర్భస్రావాలతో అనేక రోగాల బారిన పడి మరణిస్తాయన్నారు.ప్రజలు క్యాన్సర్, చర్మకారక రోగాలతో అనారోగ్యం పాలై ఆస్థినష్టంతో పాటు ప్రాణనష్టం జరుగుతుందని వివరించారు. ఈనెల 8న మూసి పర్యటన కోసం వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఇట్టి విషయాలను వివరించి గుట్టలను లీజుకు ఇచ్చే ప్రక్రియను నిలిపి వేయుటకు ప్రజలందరూ దరఖాస్తులు ఇవ్వాలని కోరారు.ప్రభుత్వం గుట్టకు వెళ్లేందుకు దారిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ మండల కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కల్యారి రామచందర్,ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి కొమ్ము స్వామి,స్థానిక మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్,మదర్ డైరీ చైర్మన్,మల్లేష్,కాంగ్రేస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బాలస్వామి, దంతూరిరవిశంకర్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు, రేపాకముత్యాలు, గుడిసెవెంకటేష్, వనగంటి శంకరయ్య,నల్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం





**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి చేతుల మీదుగా కరపత్రాలు, ఇన్విటేషన్ కార్డ్స్, గోడ పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. తదుపరి ఎమ్మెల్యేకి ఆహ్వాన పత్రిక అందచేసి శ్రీస్వామివారి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడమైనదని దేవస్థానం కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు తెలిపారు.ఈకార్యక్రమంలో దేవస్థానం అర్చక, సిబ్బంది,గ్రామ పెద్దలు సీనియర్ నాయకులు నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు కాలిన కుటుంబాన్ని పరామర్శించే ఆర్థిక సహాయం అందించిన మాజీ సైనికుడు



**రఘునాథపల్లి/తరంగాలు**
ఆయుష్మాన్ హాస్పిటల్ డాక్టర్ మాజీ సైనికుడు కర్నూల్ బిక్షపతి ముదిరాజ్ ఆపద్బాంధవుడు ఆర్థిక సహాయం అందించినారు. రఘునాథపల్లి మండలంలోని గబ్బెట గ్రామంలో మంగళవారం షార్ట్ సర్క్యూట్ ద్వారా ఇల్లు దగ్ధమైన విషయాన్ని తెలుసుకొని పెండ్యాల నరేష్ వారి కుటుంబాన్ని పరమార్శించి వారి కుటుంబానికి 5000 రూపాయలు 50 కిలోల బియ్యాన్ని ఆర్థిక సహాయం అందించిన ఆయుష్మాన్ హాస్పిటల్ డాక్టర్ ప్రొఫెసర్ తెలంగాణ మాజీ సైనికుల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బిక్షపతి మరియు జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం ముదిరాజ్ పాల్గొని వారికి ఆర్థిక సహాయం అందించినారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధ్యక్షులు రాంప్రసాద్ పెండ్యాల కొమురయ్య పెండ్యాల సత్యనారాయణ రామాంజనేయ తదితరులు పాల్గొన్నారు...

## కుల గణన ఇంటింటి సర్వే






**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
కుల గణన ఇంటింటి సర్వే బుధవారం ప్రారంభమైంది కేసముద్రం మండల పరిధిలో ఉప్పరపల్లి గ్రామ కార్యదర్శి నాగవెల్లి రంజిత్ కుమార్,మరియు ఏపిఎం రాజీర్ ,స్టిక్కర్ను ఇంటికి అంటించారు ఈ రకంగా మండల వ్యాప్తంగా సర్వే ప్రారంభమైంది ఈ సర్వే స్టిక్కర్ మూడురోజులుపూర్తి అవుతుందని గ్రామ కార్యదర్శి నాగవెల్లి రంజిత్ కుమార్ తెలిపారు తర్వాత కుల గణన ప్రారంభం అవుతుందని అన్నారు

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ప్రారంభించిన ఎంపీ ఎమ్మెల్యే



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వే లో ప్రతి ఒక్కరు వివరాలను ఎన్యూమరేటర్లకు ఇచ్చి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వేముల వీరేశం,మందుల సామెల్, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఇంటర్ సాయి రోయింగ్ ఛాంపియన్ షిప్ కి ఎంపికైన హేమంత్.





తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:
కేసముద్రం మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన నల్లగొండ హేమంత్ కేరళలో జరిగే ఆలిండియా ఇంటర్ సాయి రోయింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు నల్లగొండ హేమంత్ ఎంపికైనట్లు జేఎన్టిహెచ్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ తెలిపారు.నవంబర్ 6వ తేదీ నుండి 11వ తేదీ వరకుఈ పోటీలు కేరళలో జరగనున్నాయి.హేమంత్ ప్రస్తుతంహైదరాబాదులోని లయోలా అకాడమీలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. గతంలో పలు జాతీయస్థాయిలో పాల్గొని పథకాలు సాధించడం జరిగింది ఇతని యొక్క ఎంపిక పట్ల లయోలా కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి, మరియు కోచ్ ఇస్మాయిల్ బేగ్, అభినందించారు

## బీసీ మహిళల పాలాభిషేకం బిఎల్ఆర్ కి




తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ స్థానిక రాజీవ్ చౌరస్తా వద్ద 400 మంది బీసీ మహిళలు తమ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ మహిళలు తమ మనసులోని కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బీసీ వర్గాలకు చేసిన సేవలు విశేషమని వారు ప్రశంసించారు. మహిళలు మాట్లాడుతూ, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బీసీ కుటుంబానికి కల్యాణ లక్ష్మి పథకం ద్వారా వంట సామాగ్రి ఉచితంగా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే, ఎవరైనా బీసీ కుటుంబ సభ్యులు మరణిస్తే, ఈశ్వర బంధం" పేరుతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వైకుంఠ రథం అందించడమే కాకుండా, దహన సంస్కారములు పూర్తయ్యేవరకు అక్కడే ఉండి, తిరిగి బంధువులను ఇంటికి చేర్చే వరకు భోజన సదుపాయం ఉచితంగా కల్పించేవారు.కరోనా కాలంలో కూడా బీఎల్ఆర్ బీసీ వర్గాలకు అండగా నిలిచారని మహిళలు చెప్పారు. బీసీ సమాజంలో ఎవరైనా కరోనా బారిన పడితే వైద్యం కోసం మందులు, తగిన నాణ్యమైన సరుకులు పంపిస్తూ వారిని ప్రోత్సహించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో దోనేటి రాధా, పర్సనబోయిన నాగలక్ష్మి, మనమ్మ ఎల్లమ్మ, లక్ష్మి, సౌందర్య, మట్టమ్మ, పుల్లమ్మ, లింగమ్మ, ధనమ్మ లాంటి మహిళలు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా బంటు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. నవంబర్ 3న బీసీ గర్జన సభలో తీన్మార్ మల్లన్న, సీఎంలపై చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందిస్తూ ఈ పాలాభిషేకం నిర్వహించారు.బీసీ మహిళలు: మా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బీసీలకోసం అన్నివిధాలుగా సహాయం అందించారు. ఆయన సేవలు మరచిపోలేం"

## బాధిత కుటుంబాలకు అంబటి మహేందర్ రెడ్డి,పరామర్శ





తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:
కేసముద్రం మండలం దన్నసరి గ్రామ మాజీ ఎంపీటీసీ ధరావత్ బాలు నాయక్ సోదరులు ధరావత్ లక్ష్మణ్ మరణించగా బిచ్చా నాయక్ తండ లోని ఆ కుటుంబాన్ని, అదేవిధంగా అర్వణ పెల్లి గ్రామంలో భోగ అనిల్ మరణించగా వారి కుటుంబ సభ్యులను డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గంధసరి శ్రావణ్ పరామర్శించారు. వారితో పాటు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగొల్లపెల్లి మహేందర్,బేరువాడ మాజీ సర్పంచ్,ఉప సర్పంచ్, ముధుగిరి సాంబయ్య, భీముడు,జూకంటి కుమారస్వామి,కళ్లెం శ్రీనివాస్ రెడ్డి మండల కార్యదర్శి,కాముని కుమారస్వామి మండల సహాయ కార్యదర్శి, ఎస్టీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా రమేష్,లింగాల నేతాజీ మండలయూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్,జాటోత్ లక్ష్మణ్ మండల ప్రధాన కార్యదర్శి, పుట్ట ప్రభాకర్, బిచ్చ నాయక్ తండ మాజీ సర్పంచ్ గుగులోతు రాములు,గ్రామ పార్టీ అధ్యక్షులుగుగులోతు యాకూబ్,మాలు నాయక్,లాకావత్ భద్య,బోరెడ్డి వీరారెడ్డి ,కంచ శ్రీను,బబ్బురుసతీష్,తగురు వెంకట నర్సు,గంధం సంతోష్,గంధసిరి వెంకన్న,అశోక్,బబ్బురు సందీప్,బుర్ర సుధాకర్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులపై జాతీయ సదస్సు

**-రెండు రోజులపాటు తెలంగాణ ఆధ్వర్యంలో నిజామాబాదులో నిర్వహణ సీసీఐ జాతీయ నేతల వెల్లడి.**

తరంగాలు /నర్సంపేట ఆర్సీ :
భారత వినియోగదారుల సంఘాల సమాఖ్య కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ ) ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు సీసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి వెల్లడించారు.వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో సీసీఏ ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ స్వగృహంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో జాతీయ సదస్సు వివరాలను వెల్లడించారు. సీసీఐ రాష్ట్ర అధ్యక్షులు మొగిలిచర్ల సుదర్శన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూగురుపల్లి శ్రావణ్ కుమార్ తో కలిసి చక్రపాణి జాతీయ సదస్సు కార్యక్రమం లక్ష్యాలను నిర్దేశించారు. తెలంగాణా రాష్ట్రంలో అక్టోబర్ 14 నుండి ప్రారంభమైన 'ఈట్ రైట్ ఫుడ్' అనే అంశము పై మూడు నెలల పాటు నిర్వహిస్తున్న సర్వే,చైతన్యం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18,19 లలో నిజామాబాద్ జిల్లా కేంద్రం లో రెండు రోజుల వినియోగదారుల జాతీయ సదస్సు




జరుగుతున్నదన్నారు. మొదటి రోజు 18 తేది కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ వినియోగదారుల ప్రతినిధుల జాతీయ కమిటీ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం జరుగనున్నదన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన 53 మంది జాతీయ కమిటీ ప్రతినిధులు ఈ సదస్సులో హాజరవుతున్నారన్నారు.చీఫ్ పాట్రన్ డా.అనంత శర్మ, డా. అరుణ్ కుమార్, జాతీయ అధ్యక్షురాలు ప్రీతి పాండ్య, కార్య నిర్వాహక అధ్యక్షుడు యం.సెల్వరాజు ల అధ్వర్యంలో జరిగే గవర్నింగ్ కౌన్సిల్ లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ పై పలు తీర్మానాలు చేయనున్నట్లు జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి తెలిపారు.ఆహార కల్తీ లేని ప్రభుత్వ విధానాలు,వివిధ ప్రభుత్వ రంగ సంస్థల భాద్యతలు అనే అంశము పై తేది 19న జరిగే జాతీయ సదస్సులో సూక్ష్మ పోషకాలను అదనంగా కలిపే ఫోర్టిఫైడ్ బియ్యం,వంట నూనెలు, వనస్పతి,పాలు,పాలపొడి నాణ్యతలలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలు, ప్రభుత్వ రంగ సంస్థలైన పౌరసరఫరాల శాఖ, లీగల్ మెట్రాలజి,ఆహార కల్తీ నిరోధక శాఖ,ఐసీడీఎస్,ఆగ్ మార్క్, ఔషద నియంత్రణ శాఖ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ల ముఖ్య పాత్ర లపై సదస్సు జరుగనున్నదని సిసిఐ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి చర్ల సుదర్శన్ తెలిపారు.ఇట్టి జాతీయ స్థాయి సదస్సులో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,అంగన్వాడీ టీచర్లు, వినియోగదారుల ప్రతినిధులు,విజిలెన్స్ మానికరం కమిటీ ప్రతినిధులు పాల్గొనాలని సిసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ కోరారు,అలాగే బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా, అగ్మార్క్,హాల్ మార్క్ తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమాలలో పాల్గొనాలనుకొనే ప్రతినిధులు ముందుగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

# ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజు నమోదు చేయాలి





**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తరంగాలు/నల్గొండ ఆర్సీ :
కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం ఆమె మునుగోడు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలను సరిగా నిర్వహించకుంటే కమిషన్ కట్ చేయడం జరుగుతుందని ఆమె కొనుగోలు కేంద్రం నిర్వాహకులను హెచ్చరించారు.రైతులు ధాన్యం తీసుకువచ్చిన అనంతరం 17శాతం తేమ ఉన్నట్లయితే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, ఒకవేళ తేమశాతం ఎక్కువుంటే అక్కడే ఆరబెట్టాలని, వర్షం వచ్చేలా ఉంటే పక్కనే ఉన్న గోదాంకు ధాన్యాన్ని తరలించాలని సూచించారు.రైతులు ప్రభుత్వం



ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు ధాన్యాన్ని పూర్తి నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ముఖ్యంగా తేమ ఎక్కువగా లేకుండా తాలు,మట్టి పెల్లలు లేకుండా తీసుకురావాలని తెలిపారు.అనంతరం మునుగోడు లోనే ఉన్న సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఒక్క శాతం తేమ ఎక్కువున్నా సిసిఐ వారు పత్తిని కొనుగోలు చేయడం లేదని, కొనుగోలు కేంద్రంలోనే ఉంటే వర్షానికి పత్తి తడిసిపోతున్నదని, క్వింటాలకు 6000 రూపాయల చొప్పున ఖర్చు అవుతున్నదని, కిలోకు 16 రూపాయల చొప్పున కూలీ చెల్లిస్తున్నామని, అందువలన సరాసరి తేమని పరిగణనలోకి తీసుకొని పత్తిని కొనుగోలు చేయాలని పత్తి రైతులు జిల్లా కలెక్టర్ తో విజ్ఞప్తి చేశారు పత్తి తేమ శాతం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందని ,వారి నిబంధనలను తప్పకుండా పాటించవలసిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ పత్తిని ఎప్పుడు తీసుకువచ్చారని, కొనుగోలు కేంద్రానికి తెచ్చినప్పుడు తేమ శాతం ఎంత ఉందని? ఇప్పుడు ఎంత ఉందని ప్రశ్నించారు. అనంతరం సీసీఐ ప్రతినిధులతో మాట్లాడుతూ సరైన విధంగా తేమ వచ్చినట్లయితే వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు. పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, తహసిల్దార్ నరేందర్, సిసిఐ ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

# పింగిలి శ్రీపాల్ రెడ్డిని గెలిపించండి మంచి పిఆర్సిని ఇప్పిస్తాం

**-హైస్కూల్లో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి**

తరంగాలు/ నడికూడ
నడికూడ మండలంలో పింగిలి శ్రీపాల్ రెడ్డిని గెలిపించి మంచి పిఆర్సిని ఇప్పించటమే కాకుండా, ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించి, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించుటకు పీఆర్టీయూ సంఘం కృషి చేయడం జరుగుతోందని పీఆర్టీయూ టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి అన్నారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి గెలుపు కొరుతూ నడికూడ మండలంలోని కంటాత్మకూర్, కౌకొండ, నడికూడ, రాయపర్తి, వరికోల్, నార్లాపూర్, చర్లపల్లి ఉన్నత పాఠశాలలలో ప్రచారం నిర్వహించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం పని చేస్తు పీఆర్టీయు తరుపున పోటీలో ఉన్న శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఆత్మగౌరవం



కాపాడే సంఘం మరియు అనేక జీవో లు సాధించిన సంఘం అని అలాంటి సంఘం తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న పోటీ చేయుచున్న పింగిలి శ్రీపాల్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నడికూడ మండల శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ మన ప్రాంతావాసి, వరంగల్ ముద్దుబిడ్డ, ఉపాధ్యాయుల పక్షపాతి పింగిలి శ్రీపాల్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరుగు శంకర్, రాష్ట్ర అసోసియేట్



అధ్యక్షుడు గొట్టేముక్కుల శ్రీనివాస్ రెడ్డి, హనుమకొండ జిల్లా, ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, జిల్లా కార్యదర్శి శరత్ గౌడ్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు అచ్చ సుదర్శన్, మోడెం రాజేందర్ బాబు, నన్నేసాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్స్ వెంటనే విడుదల చేయాలి

-పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్స్ పెంచి ఇవ్వాలి

-వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు, స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాక రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులతో రోడ్లపై కొచ్చి ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తున్నట్టు వ్యవహరించడం సరైనది కాదన్నారు, ఒక పక్క మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అని ప్రజలు భ్రమలతో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటే తమ పిల్లల్ని వేలకు వేలు ఫీజులు కట్టి చదివించుకోలెక పోతున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు ప్రభుత్వం తక్షణమే పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలన్నారు లేకపోతే అన్ని మండలాలలో జిల్లాలలో ఉన్న విద్యార్థులను ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం గా కదిలించి ఐక్యం చేసి రాష్ట్రవ్యాప్తంగా స్కాలర్షిప్ విడుదల కోసం పెద్ద ఎత్తున ఆందోళన చేసినందుకు సిద్ధంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మైసోల్ల నరేందర్, ఏసోఫ్, కావ్య, నేహాసిరి, మమత తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ...



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
బిజెపి వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మార్టిన్ లూథర్ కుమారుని వివాహమహోత్సవ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు,నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి కంభంపటి ప్రతాప్,ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు ఎడ్ల అశోక్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి,వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్ కేశవ రెడ్డి,రాష్ట్ర ఎస్ సి మోర్చ ఉపాధ్యక్షుడు బన్న ప్రభాకర్ ,జిల్లా నాయకులు గట్టికోప్పుల రాంబాబు, కనుకుంట్ల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు





**తరంగాలు/ పరకాల**
బుధవారం రోజున పరకాల పట్టణంలోని ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూల్లో భోజనం పరిశీలించడం జరిగింది. ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం అన్నం తిన్న తర్వాత వాటర్ లేని పరిస్థితి ఈ తెలంగాణ రాష్ట్రంలో ఉందన్నారు. అలాగే పరకాల పట్టణంలో ఉన్న గర్ల్స్ స్కూల్ బిల్డింగ్ ప్రారంభమై కనీసం రెండు సంవత్సరాలు గడుస్తున్న కూడా ఇప్పటివరకు ఆ బిల్డింగ్ పూర్తి కాక విద్యార్థులు ఇరుకు గదుల్లో చదువుకోలేక తీవ్రమైన ఇబ్బందులకు గురై విద్యార్థులు విద్యకు దూరమవుతుందన్నారు. గర్ల్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ తో మాట్లాడి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి బిల్డింగ్ పూర్తి చేయాలన్నారు లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని కళ్యాణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్, పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## తూతూ మంత్రం గా సామాజిక తనిఖీ





**తరంగాలు /నర్సంపేట ఆర్సీ:**
స్వచ్ఛ భారత్ మరుగుదొడ్లు 2015 తూతూ మంత్రం గా సామాజిక తనిఖీ చేపట్టారని స్థానికులు ఆరోపించారు. స్వచ్ భారత్ మిషన్ లో భాగంగా 2015 సంవత్సరం నుండి ఇప్పటివరకు ఫేస్ -1. ఫేస్-2.మరుగుదొడ్ల నిర్మాణం వాడకం మీద తనిఖీ చేయడానికి సెంట్రల్ టీ సభ్యులు వరంగల్ జిల్లాలోని ఖానాపురం మండలం మనుబోతుల గడ్డ, చెన్న రావు పేట మండలంలోని ఖాదర్ పేట,కోనాపురం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా బహిరంగా మల మూత్ర విసర్జన నిషేధించి అందరూ తప్పనిసరిగా మరుగుదొడ్లను వాడాలని సెంట్రల్ టీ సభ్యులు గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో. ఎం పి ఒ .( ఈ సి టి ఎ ) పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీడీపీ నల్లగొండ పార్లమెంట్ అడ్ హక్ కమిటీ సభ్యులుగా పోగుల సైదులు గౌడ్.



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం నల్లగొండ పార్లమెంట్ అడ్ హక్ కమిటీ సభ్యులుగా పోగుల సైదులు గౌడ్ ని నియమించారు. అనంతరం పోగుల సైదులు గౌడ్ మాట్లాడుతూ తనపై కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణాలో పార్టీకి పూర్వ వైభవం సాధనకు తన వంతు కర్తవ్యం నిర్వర్తిస్తానని అన్నారు. ఇంతటి అవకాశాన్ని కల్పించిన శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి సహకరించిన బక్కన నరసింహులు నన్నూరి నర్సిరెడ్డి నెల్లూరి దుర్గాప్రసాద్, జడ రాములు యాదవ్ గార్లకు కృత్ఞతలు తెలియజేసారు

## ఉచిత కంటి వైద్య శిబిరం



**రఘునాథపల్లి/ తరంగాలు**
శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి హనుమకొండ ఆధ్వర్యంలో బుధవారం రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఈ ఆసుపత్రిలో హెల్త్ ఇన్సూరెన్స్ లు ఈ హెచ్ ఎస్ సేవలు ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు గ్రామస్తులు బత్తిని మల్లేష్ గోనే సుధాకర్ గుర్రాల లక్ష్మణ్ కవాటి దానయ్య ఎడ్ల యాకస్వామి కారోబార్ కొయ్యడ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు...

## గాజులరామారం కోటి దీపోత్సవంలో చివరి రోజు అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ కైలాష్ హిల్స్ లో పవిత్రమైన కార్తీకమాసం సందర్భంగా గత ఐదు రోజులుగా శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం, నందు పంతులు మిత్ర బృందం వారి ఆధ్వర్యంలో కొనసాగుతున్న కోటి దీపోత్సవం కార్యక్రమం కన్నుల పండుగగా కోన సాగుతుంది.. బుధవారం చివరి రోజు కావడంతో ఉదయం వేళలో నిత్య హోమాలతో పాటు సాయంత్రం అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ పడిపూజ వేడుకకు అయ్యప్ప స్వామి భక్తులు, స్థానిక నాయకులు, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అయ్యప్ప పూజను తిలకించారు. అనంతరం భక్తులు దీపాలను వెలిగించారు. ఈ వేడుకకు పలువురు పీఠాదీపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హిందూత్వాన్ని, సనాతన ధర్మాన్ని కాడుకునేందుకు ప్రతి ఒక్క హిందూవు కంకణబద్దులై ఉండాలన్నారు... నేటి సమాజంలో కనుమరుగవుతున్న బంధాలు, బంధుత్వాలు, మానవత విలువలను తమ పిల్లలకు నేర్పించాల్సిన బాధ్యత వారి తల్లిదండ్రులపైనే ఉందన్నారు. లోక కల్యాణర్థం కోసం నిర్వహించిన ఈ కోటి దిపోత్సవం కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన అశ్రేష భక్త జనానికి వారు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులందరిని ఆకట్టుకున్నాయి.

## 12 గంటల్లో 10 వేల డాలర్లు పెరిగిన బిట్ కాయిన్ ధర



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
12 గంటల్లో 10 వేల డాలర్లు పెరిగిన బిట్ కాయిన్ ధర అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలు ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలపై ప్రభావం చూపిస్తున్నాయి. ట్రంప్ గెలుపుతో అన్ని దేశాల స్టాక్ మార్కెట్లు పుంజుకున్నాయి. బిట్ కాయిన్ ధర ఒకేసారి భారీగా పెరిగింది. అమెరికాలో ఓట్ల లెక్కింపు ప్రారంభం అయిన సమయంలో 63 వేల 467 డాలర్లుగా ఉన్న బిట్ కాయిన్ ధర కాబోయే అధ్యక్షుడు ట్రంప్ అని డిసైడ్ కాగానే ఏకంగా 73 వేల 605 డాలర్లకు చేరుకుంది. అంటే 12 గంటల్లోనే 10 వేల డాలర్లు పెరిగింది.

## ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ను కలిసిన నాయకులు



**రఘునాథపల్లి /తరంగాలు**
రాజ్యసభ సభ్యులు మందాడి అనిల్ కుమార్ యాదవ్ ను కాంచనపల్లి సొసైటీ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కవాటి భాస్కర్ యాదవ్ జిల్లా నాయకులు తాటికొండ వెంకటేష్ యాదవులు కలిశారు. బుధవారం హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి యాదవ హక్కుల సమస్యలపై చర్చించినట్లు వారి తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## తొర్ర యాదమ్మ మృతదేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెసు నాయకులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు తొర్ర విష్ణు తల్లి యాదమ్మ అనారోగ్యంతో కొద్ది సేపటి క్రితం పరమపదించారు. వారి పార్థివదేహంపై మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును తనిఖీ చేసిన

**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**తరంగాలు/ నల్గొండ ఆర్సి :**

ప్రతినెల నిర్వహించే సాధారణ తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గోదాం వద్ద ఏర్పాటుచేసిన సెక్యూరిటీని,పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.కలెక్టర్ వెంట కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్ ,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు విజయ్, కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి





**రఘునాథపల్లి/ తరంగాలు**

రఘునాథపల్లి గ్రామానికి చెందిన చింత కింది ఎల్లయ్య గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు. స్థానిక ఎస్సై డి. నరేష్ తెలిపిన వివరాల ప్రకారం రఘునాథపల్లి గ్రామానికి చెందిన చింతకింది ఎల్లయ్య (70) బుధవారం తెల్లవారుజామున 5:30 గంటలకు లేచి హైదరాబాద్- వరంగల్ జాతీయ రహదారిపై వాకింగ్ కి వెళ్లగా రఘునాథపల్లి శివారులో ఉన్న వై కుమార్ పెట్రోల్ బంకు సమీపంలో జనగామ నుండి హనుమకొండ వైపుకు వెళ్ళు గుర్తు తెలియని వాహనంను నడుపు వ్యక్తి అతివేగంగా ఆ జాగ్రత్తగా నడిపి రోడ్డు పక్కన వాకింగ్ చేస్తున్న ఎల్లయ్యకు ఢీకొట్టగా ఎడమ చేతికి, కడుపులో కుడి కాలుకు తీవ్ర గాయాలు కాగా రోడ్డుపై వెళ్ళు వ్యక్తి ఫిర్యాదు తండ్రి ఫోన్ నుండి ఫిర్యాదుడికి ఫోన్ చేసి చెప్పగా ఫిర్యాది అతని భార్య వరలక్ష్మి ఇద్దరు కలిసి తన తండ్రిని 108 అంబులెన్స్ లో జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ ఉదయం 7 గంటలకు మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమారుడు ఉపేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి నరేష్ తెలిపారు...

# క్రీడాకారులకు అభినందనలు తెలిపిన ఏసిపి పార్థసారథి



**జనగామ/తరంగాలు**

ఈనెల 7, 8,9 తేదీలలో యాదాద్రి జిల్లాలో తుర్కపల్లి మండలంలోని మాదాపూర్ గ్రామంలో జరిగే 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 17 విభాగంలో కబడ్డీ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులను జనగామ ఏసిపి పార్థసారథి క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చక్కని క్రీడా ప్రతిభను కనబరిచి మీ గ్రామానికి జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తేవాలని క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉన్న ఈ తరుణంలో కష్టపడే ఆడాలి క్రమశిక్షణతో మెదగాలని క్రీడాకారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ధర్మ కంచ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పోగుల నరేందర్ గౌడ్, నర్మెట మండలం కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ తేజావత్ మోహన్, జనగామ జిల్లా సీనియర్ జాతీయ కాబట్టి క్రీడాకారుడు నేనావత్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# చైన్ స్నాచింగ్‌ల బారిన పడకుండా ఉండడానికి మహిళలకు మధిర టౌన్ పోలీసు వారి సూచనలు

**-ఎస్సై ఎన్.సంధ్య**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : మధిర :**

మహిళలు బంగారు ఆభరణాలు ధరించినపుడు అప్రమత్తంగా అవగాహనతో ఉండాలని మధిర టౌన్ ఎస్ఐ ఎన్.సంధ్య సూచనలు ఇచ్చారు.మీరు పబ్లిక్ ప్లేస్‌లో ఉన్నప్పుడు మీ చుట్టూ ఉన్నవారిపై పూర్తి శ్రద్ధ వహించండి.ఒంటరిగా నడుస్తున్నప్పుడు టెక్స్ట్ సందేశాలు ఫోన్‌లో మాట్లాడటం మానుకోండి.పెద్ద మొత్తంలో డబ్బు లేదా విలువైన ఆభరణాలను బహిరంగంగా ప్రదర్శించడం తీసుకెళ్లడం మానుకోండి. రాత్రి సమయంలో, పార్కులు, ప్లేగ్రౌండ్‌లు ఖాళీ స్థలాలు వంటి నిర్జన ప్రాంతాల గుండా షార్ట్‌కట్‌లను తీసుకోకుండా ఉండండి.మీ ఇంటి గుమ్మంవరకు మిమ్మల్ని అనుసరించినట్టు అనిపిస్తే జాగ్రత్తగా ఉండండి. మీకు బెదిరింపులు వచ్చినప్పుడు మీరు పోలీసులకు కాల్ చేయగల బహిరంగ ప్రదేశానికి వెళ్లండి. బాగా వెలుతురు ఉన్న రద్దీగా ఉండే మార్గాలలో ప్రయాణించండి.చీకట్లో నడవడం లేదా పార్కింగ్ చేయడంపార్కులు, ఆట స్థలాలు ఖాళీ స్థలాలు వంటి నిర్జన ప్రాంతాలు లో ఒంటరిగా ఉండవద్దు. అపరిచితుడిని మీ ఇంటి గుమ్మం వరకు అనుసరించడానికి అనుమతించవద్దు. మీరు బాగా వెలుతురు ఉన్న రద్దీగా ఉండే మార్గాలలో ప్రయాణించండి. చైన్ స్నాచింగ్‌లను నిరోధించడానికి రోడ్డుపై నడుస్తున్నప్పుడు మొబైల్ ఫోన్‌లలో మాట్లాడటం మానుకోండి.ద్విచక్రవాహనదారులు మిమ్మల్ని అనుసరిస్తే మీరు అప్రమత్తంగా ఉండాలి.ఎవరైనా మీ దగ్గరికి వచ్చి, మీరు మీ డబ్బును పడవేశారని లేదా మీ బట్టలపై కొంత మురికి ఉందని చెప్పి మీ దృష్టిని మరల్చడానికి ప్రయత్నిస్తే,జాగ్రత్త వహించండి.మహిళలు మెరిసే, ఆకర్షణీయమైన ఆభరణాలను ధరించడం మానుకోండి. మీకు అవసరమైతే, కండువా,దుపట్టా లేదా చీరతో కప్పి ఉంచండి. ఈ సమయంలో చాలా స్నాచింగ్‌లు జరుగుతాయి కాబట్టి ఉదయం సాయంత్రం నడక సమయంలో వదులుగా ఉండే నగలు, ఆభరణాలు ధరించడం మానుకోండి.మధ్యాహ్నం లేదా సాయంత్రం తమ పిల్లలను పాఠశాల నుండి తీసుకురావాల్సిన మహిళలు రోడ్లు నిర్మానుష్యంగా ఉన్నట్లయితే అప్రమత్తంగా ఉండాలి.మీరు ఒక వివాహానికి లేదా ఒక సామాజిక కార్యక్రమానికి హాజరు కాబోతున్నట్లయితే, మీకు తెలిసినవాళ్లు ఎవరైనా తోడుగా ఉండేలా చూసుకోండి. ఆభరణాలను హ్యాండ్ బ్యాగ్‌లో ఉంచి వేదిక వద్ద ధరించి బయటకు రాగానే తీసేయడం మంచిది.ఎదురుగా వస్తున్న బైకర్ మీ ఆభరణాలపై దృష్టి సారిస్తే,అప్రమత్తంగా ఉండండి.దాన్ని లాక్కోవాలనే ప్రయత్నంలో అతను బహుశా 'యు'టర్న్ తీసుకుంటాడు.చిరునామా గురించి విచారిస్తున్న అపరిచితులతో కమ్యూనికేట్ చేస్తున్నప్పుడు సురక్షితమైన దూరం ఉంచండి: మీ కారును సమీపిస్తున్నప్పుడు,వాహనంలో లేదా చుట్టుపక్కల,ముఖ్యంగా వెనుక సీటులో ఎవరూ దాక్కోకుండా చూసుకోండి.కార్ కిటికీలను మూసి ఉంచండి,వెంటిలేషన్ కోసం చిన్న ఓపెనింగ్ మినహా అన్ని సమయాల్లో తలుపులు లాక్ చేయండి.ఇంట్లో ఉన్నప్పుడు,మీరు తలుపు దగ్గరకు రాకముందే మీ కీలను సిద్ధంగా ఉంచుకోండి. మీ ప్రవేశ ప్రాంతం బాగా వెలిగేలా చూసుకోండి.మీరు అపార్ట్‌మెంట్‌లో నివసిస్తుంటే,మీ వెనుక ఉన్న లాబీ డోర్‌ను మూసివేయండి.అపరిచితులతో ఐ కాంటాక్ట్ ని నివారించండి.ఒంటరిగా బయటకు వెళ్లేటప్పుడు ఆభరణాలు ధరించడం మానుకోండి నిర్జనమైన రోడ్లు వీధుల్లో నడవడం మానుకోండి.చైన్-స్నాచర్లను నిరోధించడానికి కర్ర,విజిల్ ఎర్ర మిరప పొడిని తీసుకెళ్లండి.మిమ్మల్ని ఎవరైనా వెంబడిస్తున్నారని మీరు భావిస్తే,డైరెక్షన్ ని మార్చండి లేదా వీధిని దాటండి.ఆ వ్యక్తి పట్టుదలగా అలాగే వెంబడిస్తూ ఉంటే,మీరు ఎక్కువ మంది వ్యక్తులు ఉన్న సమీప ప్రదేశానికి పరుగెత్తండి.వెంటనే, మీ చుట్టుపక్కల ప్రజల సహాయాన్ని కోరండి,ఏదైనా దాడి జరిగితే వెంటనే 100కి కాల్ చేయాలన్నారు.

# అలైన్ మెంట్ పేరుతో మా ప్లాట్లు తొలగించొద్దు.

**-కరెంటు,నీరు,రోడ్డు వంటి మౌలిక సదుపాయాలు కల్పించండి.**

**-రఘునాథపాలెం సర్వే నెంబర్ 218 ప్లాట్ బాధితులు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

రఘునాథపాలెం సర్వే నెంబర్ 218 లో 725 మంది నిరుపేదలకు ఆనాటి ప్రభుత్వం కేటాయించిన ప్లాట్లను సర్వేచేయడాని రెవిన్యూ వారు,నేషనల్ హై వే వారు వచ్చి సర్వే చేయడం జరిగింది. చాలా ప్లాట్స్ ఈ సర్వే లో పోతున్నాయి. కొన్ని ప్లాట్స్ గుంటలో ఉన్నాయి.మరికొన్ని ప్లాట్స్ కొద్ది గా రోడ్ కి పోతున్నాయి.ఒకప్పుడు ప్లాట్స్ లేవు అని అన్న ఎమ్మార్వో శనివారం నుండి హుటా హుటిగా వచ్చి 60 మందికి సర్వే ని చేశారు. ఆ తర్వాత సోమవారం రోజు 150 ప్లాట్స్ కి సర్వే చేసి రోడ్ కింద పోతున్నాయని తేల్చి చెప్పారు.మంగళవారం వస్తాము అని చెప్పి మంగళవారం రాకుండా ఆ మరుసటి రోజు బుధవారం వచ్చి కొద్దికొద్దిగా పోతున్న వాళ్ళు ప్లాట్లను సర్వే చేయడానికి రెవిన్యూ డిపార్ట్మెంట్ నుండి ఆర్ ఐ సత్యనారాయణ, సర్వేయర్ నుండి శివ టీం,నేషనల్ హైవే నుండి వెంకట్ టీం వచ్చి సర్వే చేసారు.కానీ ఇక్కడ బాధితులు లభో దిబో అని మొత్తుకుంటున్నారు.కారణం ప్లాట్స్ పోతున్న వాళ్ళకి భరోసా ఏంటి,పోనీ వాళ్ళకి భరోసా ఏంటి, కొద్దికొద్దిగా గా పోతున్న వారు మిగిలింది ఏం చేసుకోవాలని కన్నీరుమున్నీరు అవుతున్నారు.అసలు మా పేదవాళ్ళకు ఇచ్చిన స్థలాలే మీ రోడ్ కి కావాలా అని వాబోతున్నారు.అసలు ప్లాట్స్ నుండి రోడ్ పోకూడదు అని అంటున్నారు.ఈ రోడ్ పోతుందని మాకు ఎట్టి సమాచారం ముందుగా ఇవ్వలేదు అని అన్నారు.ఉన్న పట్టా దారులు కనీస అవసరాలైన మంచినీరు, కరెంట్, రోడ్ సదుపాయాలు కల్పిస్తే మరియు ఆర్థిసహాయం కల్పిస్తే ఇక్కడే ఉంటామని అంటున్నారు. ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారులు మా గోడు విని మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు.అలైన్ మెంట్ పేరుతో మా ప్లాట్లు తొలగించొద్దు అని ఆందోళన వ్యక్తం చేశారు. తమకు కేటాయించిన ప్లాట్లను కోల్పోవాల్సి వస్తోందని, అట్టి అలైన్ మెంట్ ను తక్షణమే నిలుపుదల చేయాలని ...లేని ఎడల చావే మాకు శరణ్యమని గోడు వెళ్లబుచ్చారు. అలైన్ మెంట్ లో ఎన్ని ప్లాట్లు కోల్పోతున్నామనే స్పష్టతను అధికారులు ఇవ్వకపోవడంపై చాలా బాధాకరమని జాతీయ రహదారుల అధికారులు మాకు సమాధానం చెప్పకుండా, మా ప్లాట్లను తొలగిస్తే సహించేది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు ఇక్కడ తమకు ప్లాట్లు లేవని చెప్పిన అధికారులు సర్వే కి ఎలా వచ్చారని ప్రశ్నించారు,ఈ కార్యక్రమం లో కుక్కల కృష్ణ, కోనేటి నారాయణ ,చెరుకుపల్లి రామయ్య ,మోదుగు రాజ్యం,రచ్చ నాగరాజు,నాగులు మీరా,హరి కృష్ణ ,కారుమంచి ప్రసాద్,ముత్తేష్,జలా శ్రీను,ఇమామ్ సాహెబ్,వంగ సతీష్ ,కుక్కల ఉదయ్ కుమార్,దశరద్ రామ్,విజయకుమారి ,రమాదేవి, సుబ్రహ్మణ్యం, పాషా,శ్రీదేవి,చముండే శ్వరి ,రమణ, గోపమ్మ ,లక్ష్మి, మెహరున్నిసా బేగం,జుబేదా,తైసేన్, స్వరూప, తేజు, కళ్యాణి,విద్య తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ బార్ అసోసియేషన్ సభ్యులు నంద్రు శ్రీరామమూర్తి పై కేసు నమోదు చేసినందుకు నిరసన కార్యక్రమం.




**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**

జగ్గయ్యపేట: పట్టణంలోని జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు వద్ద బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాగ సుందర్ రావు ఆధ్వర్యంలో నందిగామ బార్ అసోసియేషన్ సభ్యులు, సబ్ కోర్టు పబ్లిక్ పాసిక్యూటర్ గా విధులు నిర్వహిస్తున్న నంద్రు శ్రీరామమూర్తి పై నందిగామ పోలీసులు అక్రమంగా కేసు నమోదును ఖండిస్తూ న్యాయవాదులు విధులకు బహిష్కరించారు. ఈ సందర్భంగా అన్నెపాగ సుందర్ రావు మాట్లాడుతూ నందిగామ బార్ అసోసియేషన్ సభ్యులు నంద్రు శ్రీరామమూర్తి చేసిన తప్పులు ఏమిటని ప్రశ్నించారు. భారత రాజ్యాంగంలో ప్రతి పౌరుడికి వాక్కు స్వాతంత్రం హక్కు, స్వేచ్ఛ స్వాతంత్రం, పత్రిక స్వాతంత్రం, వ్యక్తి స్వాతంత్రం హక్కు ఉందని, తన హక్కుని బహిర్గతం చేశారని, ఇది తప్పుని పోలీసులు ఆయనపై పార్టీ రంగు పులిమి కేసు నమోదు చేయటం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి దామాల సంతోష్, ట్రెజరర్ మెట్టేల వీరాంజనేయులు, సీనియర్ న్యాయవాదులు నరసరాజు, బసవరాజు, శ్రీనివాస గౌడ్, ధనుంజయుడు, న్యాయవాదులు పూల నాగరాజు, జే అశోక్ కుమార్, హనుమంతరావు, ఆర్ వి ప్రసాద్, మాతంగి నరేష్, కరిసే రత్నబాబు, అమ్ములు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో అధికారులకు ప్రజలు సహకరించాలి

**-రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజలు సర్వే అధికారులకు సహకరించాలని డీసీఎంఎస్ చైర్మన్,రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామంలో బుధవారం సర్వే మొదటి రోజు కార్యక్రమాన్ని కొత్వాల ప్రారంభించారు.ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు సర్వే అధికారులకు విద్య,ఉద్యోగ,ఉపాధి,భూమి,రేజర్వేషన్లు,రాజకీయాలు,వలసలకు సంభందించిన వివరాలను ఇంటింటి కుటుంబ సర్వే ఎన్యూమరేటర్లకు వివరించాలన్నారు.ఈ నెల 9 వ తేదీ నుండి జరగనున్న సర్వేలో రుణాలు,వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు,పశు సంపద, స్థిరాస్తి,రేషన్ కార్డు,నివాసగృహం,త్రాగు నీరు,తదితర వివరాలను సర్వే అధికారులకు చెప్పాలని అన్నారు.సర్వే ప్రశ్నావళిలో 75 అంశాలుంటాయని కొత్వాల అన్నారు. అధికారులు,కుటుంబ యజమాని,ప్రజలు సమన్వయంతో పనిచేస్తేనే సర్వే విజయవశ్రీనివాసరావు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఎంపీ ఓ నారాయణ, జగన్నాధపురం పంచాయతీ



కార్యదర్శి సాయిరాం, కాంగ్రెస్ నాయకులు కోండం పుల్లయ్య,మాలోత్ నందనాయక్, బాదర్ల జోషి, బాలినేని నాగేశ్వరరావు, కామచారి, బానోత్ బాలాజీ, దారా చిరంజీవి, ఎస్.కె.చాంద్ పాషా, పైడిపల్లి మహేష్,ఉండేటి శాంతివర్ధన్,దానయ్య, నరేష్,జాటోత్ లక్ష్మి, ధర్మసోత్ సేవ్యా,ధర్మసోత్ రాములు,రామిరెడ్డి,వీసం కృష్ణ, గోపయ్య, చందు,పురుషోత్తమ్,గండం సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ నూతన భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలకేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంకు నూతన భవనాన్ని బుధవారం రోజు ప్రారంభించిన తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి,పచ్చిమట్ల మదార్ గౌడ్, తాజా మాజీ ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు ముద్దసానీ సిద్ధులు గౌడ్,పిఎసిఎస్ సీఈఓ యాస కిరణ్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్లు నోముల వెంకట్ రెడ్డి తదితరులు, మండల నాయకులు, పిఎసిఎస్ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేని సందర్శించిన ఇంచార్జి ఎంపిఓ లోకేశ్వర్ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా బుధవారం రోజు రాయపల్లి లింగరాజుపల్లి పల్లెర్ల కూరెళ్ళ తుక్కాపురం ఆత్మకూరు గ్రామ పంచాయతీలలో ఇన్చార్జ్ ఎంపీఓ ఏల్మినేటీ లోకేశ్వర్ రెడ్డి సందర్శించడం జరిగింది. అనంతరం వారు ఏన్యూమరేటర్లకు జవాబు దారీతనంతో సమగ్రమైన సమాచారాన్ని సేకరించాలని అన్నారు. వీరివెంటా ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏన్యూమరేటర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## బీసీ కులగణన సర్వే పక్రియను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం అనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బీసీ కులగణన సర్వే పక్రియను యాదగిరిగుట్ట పట్టణంలోని బీసీ కాలనిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బుధవారం రోజు ప్రారంభించారు. సామాజిక,ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ,కుల,సమగ్ర ఇంటింటికి కుటుంబనికి సంబంధించిన సర్వేను ఈ పక్రియ లో నిర్వహిస్తారని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్,తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురంలో బిజెపి సభ్యత్వాల సేకరణ కార్యక్రమం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం కొండాపురం గ్రామంలో బూత్ నెంబర్ 234 లో సభ్యత్వాల సేకరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, ఆత్మకూరు(ఎం) మండల శాఖ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జోరుక ఎల్లేష్ ముదిరాజ్, జనతా పార్టీ కిసాన్ మోర్చా మాజీ మండల ప్రధాన కార్యదర్శి మంచాల కుమార్, బీజేవైఎం నాయకులు కోల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు పాడి పశువుల పంపిణీకి చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు,స్థానిక యువత లైబ్రరీ వినియోగించుకునేలా చూడాలి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఇందిరా మహిళా డైరీ ఏర్పాటులో భాగంగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి పాడి పశువులను సంబంధిత కార్పొరేషన్ల ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండల కేంద్రంలో పర్యటించి ఇందిరమ్మ మహిళా డెయిరీ చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...చిల్లింగ్ యూనిట్ ఏర్పాటు చేసే స్థలం వెంటనే స్వాధీనంలోకి తీసుకొని ప్రహరీ గోడ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ముదిగొండ మండల పరిధిలో చిల్లింగ్ యూనిట్ సంబంధించి 5 పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి పాల సేకరణ కేంద్రానికి కనీసం 10 మంది పాడి రైతులను ట్యాగ్ చేయాలని అన్నారు.పాడి పశువులను పంపిణీ చేసేందుకు మహిళా సంఘాల సభ్యులలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.పాడి పశువుల అంశంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత కల్పించాలని,ప్రస్తుతం ఒకటి,రెండు పశువులు ఉన్న వారికి మరో రెండు పాడి పశువులు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పాడి పశువుల పంపిణీ కోసం లబ్ధిదారులను గుర్తించిన తర్వాత వారికి సంబంధిత కార్పొరేషన్ల (ఎస్సీ,బీసీ,ఎస్టీ) ద్వారా రుణం మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం ముదిగొండ మండలంలో ఉన్న గ్రంథాలయాన్ని కలెక్టర్ సందర్శించారు.లైబ్రరీలో అందుబాటులో ఉన్న పుస్తకాలు, ఎంతమంది పాఠకులు ప్రతి రోజు గ్రంథాలయానికి వస్తున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువకులు హాజరవుతున్నారా, వారికి స్టడీ మెటీరియల్ అందించారా మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లైబ్రరీలో పుస్తకాల రిజిస్టర్,పుస్తకాల లెండింగ్ రిజిష్టర్లను కలెక్టర్ పరిశీలించారు.గ్రంథాలయాన్ని ప్రతి రోజు తెరిచే విధంగా చర్యలు తీసుకోవాలని, దీని నిర్వహణ బాధ్యతలలో స్థానిక యువతను భాగస్వామ్యం చేయాలని, ముదిగొండలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ఈ లైబ్రరీ వినియోగించుకునేలా చూడాలని, గ్రంథాలయం మరమ్మత్తుల కోసం అవసరమైన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, డిటీడబ్ల్యూఓ విజయలక్ష్మీ, ముదిగొండ మండల ఎంపీడీఓ శ్రీధర్ స్వామి, తహసీల్దార్ సునీత ఎలిజబెత్, లైబ్రేరియన్ శ్రీనివాస్, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారినా మారని సచివాలయ సిబ్బంది పనితీరు

**-ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలం లింగాల గ్రామం.**




**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.** వత్సవాయి మండలంలోని లింగాల గ్రామం సచివాలయం సుమారు 10:30 అవుతున్న తాళాలు తీయని సిబ్బంది.వివరాలు ఇలా ఉన్నాయి లింగాల, గంగవల్లి, పోచవరం ఈ మూడు గ్రామాలకి ఒకటే సచివాలయం. ఈ మూడు గ్రామాల ప్రజలు వివిధ పనుల కోసం సచివాలయం కి వచ్చి వెళ్తుంటారు. ప్రతిరోజు సుమారు టైం 10:30 అయిన తాళాలు తెరుచుకొని సచివాలయం సిబ్బంది కనీసం ఫోన్ చేసినా ఎత్తి సమాధానం చెప్పని సచివాలయం సిబ్బంది.ప్రభుత్వాలు మారుతున్నా సచివాలయం సిబ్బంది టైం పాటించడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సరియైన సమయం పాటించేలా సచివాలయం సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు. ఎన్నాళ్ళున్నావీరి తీరు మారదని ప్రజలు వాపోతున్నారు. సాక్షాత్తు మాజీ ఎమ్మెల్సీ తొండపు దశరథ జనార్ధన ఉన్న గ్రామంలోనే ఇలాగ ఉంటే సాధారణ గ్రామంలోనే సచివాలయ తీరు ఎలా ఉంటుందో మనం ఊహించుకోవచ్చు అని ప్రజలు సచివాలయ సిబ్బందిని విమర్శిస్తున్నారు.

## టిడిపి వర్ధన్నపేట మండల ఆడక్ కమిటీ మెంబర్ గా మునుకుంట్ల దేవేందర్



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మునుకుంట్ల దేవేందర్ తెలుగుదేశం పార్టీ వర్ధన్నపేట మండల ఆడక్ కమిటీ మెంబర్ గా నియమితులయ్యారు. వర్ధన్నపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చాడ మరియ ( సురేఖ) వర్ధన్నపేట టిడిపి పార్టీ మండల అడక్ కమిటీ మెంబర్ గా మునుకుంట్ల దేవేందర్ ను నియమించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా మునుకుంట్ల దేవేందర్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ బడుగు బలహీనుల పేదల పార్టీ సామాన్యులను సైతం రాజకీయాలు నేర్పి లీడర్లుగా తీర్చిదిద్దిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ, రెండు రూపాయల కిలో బియ్యం, పేదవారికి బట్టలు, ఇల్లు లేని వారికి ఇల్లు, మహిళలకు సమాన హక్కులు , రైతులకు, భూమి శిస్తునుండి విముక్తి కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ .స్వర్గీయులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్రంలో ఏ గ్రామంలో చూసిన వాటర్ ట్యాంకులు, స్కూల్ బిల్డింగులు, సిసి రోడ్లు, చెక్ డ్యాములు, పచ్చదనం పరిశుభ్రత, ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణలో ఎదిగిన నాయకులు ఈరోజు ముఖ్యమంత్రులు గా ,మంత్రులు గా, ఎమ్మెల్యేలు గా , జడ్పిటిసిలు గా, ఎంపీపీలు గా, పి ఎ సి ఎస్ చైచైర్మన్ గా , మండల పార్టీ అధ్యక్షులు గా, సర్పంచులు గా , ఎంపీటీసీలు గా, రాజకీయ పదవులు అనుభవించారు, అనుభవిస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. ఈ నియమకానికి సహకరించిన వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ చాడ మరియా సురేఖ కి కృతజ్ఞతలు తెలియజేశారు.




## హైకోర్టు ఏజీపీ రత్నకు సత్కారం.



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఏ.జి. పి గా నియమితులైన బుదవాడ గ్రామానికి చెందిన మూడవత్ రత్న ను బుధవారం జూనియర్ సివిల్ జడ్జెస్ కోర్ట్ అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ టి ఎల్ నరసింహారావు తన ఆఫీసు నందు శాలువా తో సత్కరించారు అభినందనలు తెలిపారు. గ్రామస్థాయి నుండి హైకోర్టు ఏజీపీగా నియమితులవడం మన ప్రాంతానికి గర్వకారణమని రత్న మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మెట్టెల వీరాంజనేయులు కుందెన శ్రీనివాసరావు పాల్గొన్నారు

## భాదిత కుటుంబానికి బియ్యం పంపిణి



**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట :**
భాదిత కుటుంబానికి ఆత్మీయ నేస్తం(కాకతీయ స్కూల్)పక్షాన బియ్యం పంపిణి చేసి అండగా నిలిచారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన పాశికంటి సహదేవ్ ఇటీవల మృతి చెందాడు. బుధవారం ఆత్మీయ నేస్తం(కాకతీయ స్కూల్) పక్షాన 50 కిలోల బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాకతీయ యాజమాన్యం గొడిశాల శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయులు ఆబర్ల సాయిలు,సమ్మెట సదాశివుడు, కోదాటి అరవింద్,మహేందర్, పెద్దూరి మహేష్, తుళ్ళ కుమారస్వామి, అంబటి ఎల్లస్వామి, పోశాల సంతోష్ కుమార్ మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

**-షి టీమ్ సీఐ బి.సత్యనారాయణ**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఖమ్మం కోదాడ క్రాస్ రోడ్ లో సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాలలో షి టీమ్స్ గూర్చి అవగాహన కార్త్యమము షి టీం సిఐ బి. సత్యనారాయణ విద్యార్థినిలకు అవగాహన సదస్సు కల్పించారు. ఈ కార్త్యమములో షి టీమ్ సిఐ బి.సత్యనారాయణ మాట్లాడుతూ....మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటే షి టీమ్స్ కి సమాచారమివ్వలని తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్




పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 8712659222 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సపాల్, షి టీం సభ్యులు చక్రధర్ రాజు, కిరణ్,250 విద్యార్థినిలు హాజరయారు.

# డ్రైవర్ నిర్లక్ష్యం,చీకట్లో రోడ్డుపై నిలిపిన డీసీఎం వాహనం

**-డీసీఎం వాహనాన్ని ఢీకొని ద్విచక్ర వాహనదారుడు దుర్మరణం**

**-మరొకరికి తీవ్ర గాయాలు,ఆసుపత్రికి తరలింపు**

**తరంగాలు/నల్లబెల్లి,06నవంబర్:**
ఓ డీసీఎం డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా యువకుడి నిండు ప్రాణం బలై పోయింది. వివరాల్లోకి వెళ్తే నల్లబెల్లి మండలంలోని బోల్లోనిపల్లి మూలమలుపు వద్ద ఒక డీసీఎం వాహనం బ్రేక్ డౌన్ అయినా ఆ డీసీఎం వాహనాన్ని ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా మంగళవారం రాత్రి సమయంలో నడిరోడ్డు మీద నిర్లక్ష్యంగా నిలపడం వల్ల,చీకట్లో డీసీఎం వాహనాన్ని గమనించకుండా ద్విచక్ర వాహనం (పల్సర్) మోటార్ సైకిల్ నడుపుకుంటూ వస్తున్న ఇద్దరు వ్యక్తులు దుగ్గొండి మండలానికి చెందిన అర్షం రాజేష్,శాయంపేట మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన మంద సాయిరాం అలియాస్ సిద్ధు అనే ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్ వాహనంతో ఆగి ఉన్న డీసీఎంకు ప్రమాదవశాత్తు



ఢీకొనగా,అందులో అర్షం రాజేష్ వయస్సు 27 అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా, సాయిరాం అలియాస్ సిద్ధు అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. అర్షం రాజేష్ సోదరుడు అర్షం రాకేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం నల్లబెల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రశాంత్ బాబు తెలిపారు.

# సి.హెచ్.సి వర్ధన్నపేటలో వైద్య సేవలు భేష్




**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
వైద్య పరీక్షల నిమిత్తం సర్కార్ దవాఖానకు పోవాలంటే

**-నిరంతరం ప్రజలకు అందుబాటులో వైద్యులు**
**-రోగులకు మెరుగైన వైద్య సేవలు,ఆహ్లాదకరంగా ఆసుపత్రి పరిసరాలు**
**-వైద్యుల సేవలను కొనియాడుతున్న ప్రజలు**
**-కానుపు కావాలంటే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాల్సిందే**
**-సాధారణ,చిన్న,పెద్ద ఆపరేషన్ల ద్వారా ప్రసవాలు**
**-ప్రజల మన్ననలు పొందుతున్న వైద్యులు,సిబ్బంది**
**-ఎన్నో అరుదైన ఘనతలు వర్ధన్నపేట ఆసుపత్రి వైద్యుల సొంతం**

ఒకప్పుడు నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానకు అనే ప్రజలు నేడు పోతే సర్కార్ దవాఖానకే పోతా అనేంతగా ప్రజలకు నిత్యం మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు.మెరుగైన వైద్య సేవలు అందించడమే కర్తవ్యంగా భావించి పని చేస్తున్న వర్ధన్నపేట ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యుల యొక్క సేవలు భేష్ అంటున్నారు పరిసర ప్రాంత ప్రజలు.నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు,ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు. సమయభావాన్ని పాటిస్తూ వైద్యులు,సిబ్బంది విధులకు హాజరై ప్రజలు మెచ్చుకునేలా సేవలు అందిస్తున్నారడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

**కానుపు కావాలంటే ప్రభుత్వ ఆసుపత్రికే వెళ్ళాలి**
గర్భిణులు సాధారణ ప్రసవాలు పొందాలంటే వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికే వెళ్లాలని ప్రజలు అనుకునే విధంగా సాధారణ,చిన్న,పెద్ద ఆపరేషన్ల ద్వారా ప్రసవాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు.అలాంటి అరుదైన ఘనత కేవలం వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకే దక్కింది.గతంలో సాధారణ,చిన్న,పెద్ద ఆపరేషన్ల ద్వారా ప్రసవాలు చేసి వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చరిత్ర సృష్టించారు.అదేవిదంగా నేడు ఆసుపత్రి సూపరిండెంట్ రామ్మూర్తి పర్యవేక్షణలో వైద్యులు,సిబ్బంది నాటి పని తీరుకంటే మెరుగ్గా సేవలు అందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ దవాఖానలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎన్నో అత్యాధునిక సౌకర్యాలు కల్పించి సర్కారు దవాఖానకు మాత్రమే వెళ్లే విధంగా అభివృద్ధి చేస్తున్నారని, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆసుపత్రికి







**-ఆశా వర్కర్ చెన్నారం**

అనేక నిధులు మంజూరు చేస్తూ ఎప్పటికప్పుడు వైద్యుల పని తీరును పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇస్తూ వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి మంచి పేరు తెచ్చేలా కృషి చేస్తున్నారు.వర్ధన్నపేట మండల ప్రజలు మాత్రమే కాకుండా వివిధ మండలాల ప్రజలు వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేసుకొని ప్రసవాలు పొందుతున్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు ఆసుపత్రి సిబ్బంది అన్ని రకాలుగా సహకరిస్తూ ఇంత అరుదైన గౌరవం దక్కేలా పని చేస్తున్న వైద్య సిబ్బందిని ప్రజలు అభినందిస్తున్నారు.

**గణనీయంగా పెరుగుతున్న ఓపి సేవలు,ప్రసవాలు**
నాటి నుండి నేటి వరకు వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఓ వెలుగు వెలుగుతూనే ఉంది.అరకొర వసతులు ఉన్న నాటి రోజుల్లోనే ఎంతో మెరుగైన సేవలు అందించిన ఇక్కడున్న వైద్య సిబ్బంది,నేడు ఎన్నో రకాలుగా అభివృద్ధి చెంది అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉండడంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారు.వైద్యులు చేస్తున్న మెరుగైన చికిత్స కారణంగా రోజు రోజుకు ఓపి,ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. ప్రతి రోజు సుమారు మూడు వందల నుండి నాలుగు వందల మంది ఓపి సేవలు పొందుతున్నారు.

**నిరంతరం ప్రజలకు అందుబాటులో వైద్యులు**
రోజూ ఆసుపత్రిలో రాత్రి వేళలో సైతం వైద్యులు అందుబాటులో ఉంటూ రోగులకు ఎలాంటి





**-సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి**

ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్త చర్యలు తీసుకుని వైద్య సేవలు అందిస్తున్నారు. అనస్తిషియా, గైనకాలజిస్ట్,ఎంబిబిఎస్ వైద్యులు,సర్జన్ ఎప్పుడూ అందుబాటులోనే ఉంటున్నారు.ప్రతి రోజు వైద్యులు క్రమం తప్పకుండ బయో మెట్రిక్ విధానాన్ని పాటిస్తూ విధులకు హాజరవడం పట్ల ఉన్నతాధికారుల దృష్టిని ఆకర్శించింది ఇక్కడి వైద్య బృందం.

**అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నాం**
**సూపరిండెంట్ డాక్టర్ రామ్మూర్తి**
నిత్యం ఆసుపత్రిలో అందుబాటులో ఉంటూ రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందజేస్తున్నామని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రామ్మూర్తి తెలిపారు.వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే మెరుగైన వైద్య సేవలు అందుతాయని త్వరగా జబ్బు నయం అవుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించేందుకే 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్నాం.గర్భిణీ స్త్రీలకు, వారి కూడా వచ్చే వారికి కూడా అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూస్తూ,వివిధ రకాల వైద్య పరీక్షలు కూడా చేస్తున్నాం.

**వైద్యుల సేవలు అభినందనీయం**
**భూక్యా దీప్లా కేడీ (డీసీ తండా)**
ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటూ రోగులకు అన్ని రకాల వైద్య పరీక్షలు అందిస్తున్నారు.ఎప్పటికప్పుడు రోగుల బెడ్ వద్దకు వచ్చి వైద్య సేవలు అందిస్తున్నారా,ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని వైద్యులు ఆరా తీస్తూ తగు సూచనలు చేస్తున్నారు.

**కానుపు కావాలంటే ఇక్కడికే రావాలి**
**మాధవి ఆశా వర్కర్ (చెన్నారం)**
కానుపు కావాలంటే వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి మాత్రమే వెళ్లాలనే విధంగా వైద్య సేవలు ఉన్నాయి. ఆసుపత్రిలో ఇదివరకటి కంటే మెరుగైన సేవలు అందిచడమే కాకుండా అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి తెచ్చి కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందుతున్నాయి.

# అజేందర్ కుటుంబానికి అండగా నిలిచిన సబ్బండ వర్గాలు

**-లక్ష ఆరువేల రూపాయలు అంజలి పేరున పోస్టల్ డిపాజిట్.**
**-ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు**



**తరంగాలు/ చెన్నారావుపేట:**



చెన్నరావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చిరబోయిన అజేందర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితి తెలుసుకొని గ్రామంలోని ఉద్యోగ- వ్యాపార వ్యవసాయదారులు 41651 రూపాయలు,మెపా (ముదిరాజ్ ఎంప్లాయ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ) 24,518 - బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు 12610, భీమండి ఫ్రెండ్స్ 25000, భవన నిర్మాణ కార్మికులు 2200 రూపాయలను సబ్బండ వర్గాలు కలిసి రాజేందర్ కుమార్తె అంజలి కి పోస్ట్ డిపాజిట్లో లక్ష రూపాయలు జమ చేయడం జరిగింది,.ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగి గ్రామస్తుడు మెపా వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే అజెందర్ మరణించడం చాలా బాధాకరమని,చిన్న పెద్ద తేడా లేకుండా అందరినీ ఆప్యాయంగా పలకరించే అజేందర్ మన మధ్యలో లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన చెందారు.వారి కుటుంబ సభ్యులకు మిత్రులు, గ్రామస్తులు,కులస్తులు అందరూ ఎల్లవేళలా అండగా ఉంటామని తెలియజేశారు. కలామ్స్ ఫౌండేషన్ కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే ఆజేందర్ చనిపోవడం చాలా దుస్థికరమని అన్నారు.వారి పిల్లలకు విద్య పరంగా పూర్తిస్థాయి సహకారం ఫౌండేషన్ అందిస్తుందని తెలియజేశారు.భీమండి ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు మెరుగు కుమార్ మాట్లాడుతూ చిన్నప్పటి నుండి కష్టాలను అనుభవిస్తూ బతుకుదెరువు కోసం 20 సంవత్సరాలు భీమండి లో కూలి పని చేశామని, మా తోటి మిత్రుడు చనిపోవడం చాలా దురదృష్టకరమని బాధాకరమని ఆవేదన చెందారు.మేస్త్రి సంఘం మిత్రులు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి లేబర్ కు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు చూసుకుంటామని అన్నారు. మెపా రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి చిరుత వెంకటేశ్వర్లు సంయుక్తంగా మాట్లాడుతూ పిల్లల చదువుకు మెపా బాధ్యత వహిస్తుందని అన్నారు.అనంతరం అజెందర్ భార్య శ్రావణి మాట్లాడుతూ మా కుటుంబానికి సహకారం అందించిన సబ్బండ వర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు. చివరగా కుటుంబ సభ్యులు దాతలు అందరు కలిసి అజేందర్ చిత్రపటానికి నివాళులర్పించి మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు మరియు గ్రామ ఉద్యోగ వ్యాపార వ్యవసాయదారులు కొండ్రెడ్డి సాంబ రెడ్డి,రుద్రరాజు, పోగుల అశోక్,కాసాని రవి,కుక్కల రవి,పులి రాజ్ కుమార్,మెపా రాష్ట్ర నాయకులు దండు చిరంజీవి, నీరటి రాజు,చిరుత వెంకటేశ్వర్లు,దుండి అశోక్,బీవండి మిత్రులు మెరుగు కుమారస్వామి,అందె సత్యం,యాదగిరి,రవి అనిల్,రాజు గ్రామ కులస్తులు చిరబోయిన భిక్షపతి చిరబోయిన యాకయ్య చెలుకలపెల్లి పెద్ద వీరస్వామి చెలుకలపెల్లి చిన్న వీరాస్వామిఈర్ల పెద్ద రమేష్,పులి రాజ్ కుమార్ ,పులి చేరాలు,ఈర్ల వీరాస్వామి,చెలుకలపెల్లి ఐలుమాళ్ళు,ఐలుమల్లు, బండారి ఐలుమల్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ వద్దు -చిరు వ్యాపారులే ముద్దు

**కార్పొరేట్ వ్యవస్థను బహిష్కరిద్దాం**
**అఖిలపక్ష ఐక్యవేదిక పిలుపు.**



**వనపర్తి తరంగాలు**
వనపర్తి పట్టణం మరియు జిల్లా లోని వివిధ మున్సిపాలిటీలు బాగుపడాలంటే చిరు వ్యాపారులైన స్థానికులని కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపైనా ఉందని కార్పొరేట్ పై తాము పోరడానికి సిద్ధంగా ఉన్నామని స్థానిక యువకులు వ్యాపారవేత్తలు కదలి రావాలని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. వనపర్తి లో కార్పొరేట్ వ్యవస్థలు ఇలాగే విస్తరిస్తే చిరు వ్యాపారులు, బడ్జెట్సంస్థలు స్థానిక వ్యాపారుల సంస్థలు కనుమరుగవుతాయని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన ఇతర రాష్ట్రాల వ్యాపారులను పారదోలుదాం జిల్లా స్థానికులను ప్రోత్సహిద్దాం అంటూ అంటూ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, బీసీ నాయకులు గౌనికాడి యాదయ్య, సీనియర్ నాయకులు బొడ్డుపల్లి సతీష్, బి. ఎస్. పి టౌన్ ప్రెసిడెంట్ గంధం భరత్, శివకుమార్, రాములు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏడు క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత

**-ఒకరిపై కేసు నమోదు చేసిన పోలీసులు**

**తరంగాలు/నల్లబెల్లి:**
అక్రమంగా తరలిస్తున్న ఏడు క్వింటాల్ల పిడిఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు.నల్లబెల్లి మండలంలోని ఒల్లె నరసయ్యపల్లె గ్రామంలో బుధవారం నమ్మదగిన సమాచారం మేరకు పోలీస్ పెట్రోలింగ్ లో భాగంగా నిర్వహించిన తనిఖీల్లో అదే గ్రామానికి చెందిన కదురు లింగయ్య ఇంటి ఎదురుగా పిడిఎస్ బియ్యం ఉన్నాయని తెలిసి ఆ ప్రాంతానికి వెళ్లారు.అక్కడ పోలీస్ వారిని చూసి ఒక వ్యక్తి పారిపోవుటకు ప్రయత్నించగా అతని పట్టుకుని విచారించారు. విచారణలో తన పేరు రుదద్రగూడెం కు చెందిన తూర్పాటి కుమార్ (37) తెలిసింది.అక్రమంగా తరలిస్తున్న 14 బస్తాలు కలవు అనగా ఏడు క్వింటాళ్ల పిడిఎస్ మొత్తం విలువ 18200 గా ఎస్ఐ ప్రశాంత్ బాబు తెలిపారు.అనంతరం పి డి ఎస్ బియ్యం స్వాధీనం చేసుకొని వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషనుకు తరలించారు.

# ఆర్థిక సహాయం అందజేసిన

**-మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్ధన్ రెడ్డి**

**వలిగొండ తరంగాలు**
మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో జిల్లాసారగండ్ల నవీన్ రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ చిట్టి డి జనార్ధన్ రెడ్డి వారి కుటుంబానికి 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో వలిగొండ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి మాజీ సర్పంచ్ జిలకర దానయ్య కాంగ్రెస్ నాయకులు బండి రవికుమార్ మత్స్య కార్మిక సంఘం నిమ్మల రవికుమార్ మాజీ ఎంపిటిసి బైకానీ ముత్యాలు మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసిర బోయిన లింగయ్య జాడ నవీన్ నిమ్మల బిక్షం ఎర్ర గుట్ట వెరుపుల అబ్బయ్య నిమ్మల స్వామి బోగారం మైపాల్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది


వర్ధన్నపేట నియోజకవర్గంలో
అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న
గౌ॥ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి
తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు
ప్రతి భాను ప్రసాద్
మండల యూత్ కాంగ్రెస్ నాయకులు వర్ధన్నపేట
స్వాగతం - సుస్వాగతం


తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా
ప్రమాణస్వీకారం చేయుచున్న
శ్రీ హనుమాండ్ల తిరుపతి రెడ్డి గారికి
శుభాకాంక్షలు
జాటోత్ హామ్యా నాయక్
సుంచు సంతోష్
సోమ రాజశేఖర్ MBA
గౌ॥ శ్రీమతి హనుమాండ్ల యశస్విని రెడ్డి గారు
MLA పాలకుర్తి నియోజకవర్గం